





# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 113, పేజీలు - 08

శుక్రవారం, ఆగష్టు 23, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati












# మోదీనే అప్పులు చేశారు

## - రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు

- అదానీ వ్యవహారంపైన తేల్చాలని కోరుతూ ధర్నా
- కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసనలు
- పార్లమెంటరీ కమిటీ వేసి విచారణ జరిపించాలని డిమాండ్
- బీజేపీ పాలనలో ఈడీ ఆఫీసుల ముందు ధర్నాలు చెయ్యాల్సి వస్తుంది

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అదానీ కుంభకోణంపై ఈడీ విచారణ చేయాలని ఢిల్లీలోని ఈడీ కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతిపత్రం ఇచ్చారు. ఈడీ కార్యాలయం ఎదుట నిరసన 6లో ▶

# అత్యాచారాలపై కఠిన చట్టం చేయండి

## - మోదీకి మమతా లేఖ



**కోల్‌కతా (ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణముల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ లేఖ రాశారు. దేశంలో నిత్యం మహిళలపై జరుగుతున్న అకృత్యాలు, అత్యాచారాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ 6లో ▶

### తెలంగాణలో గ్రూప్-2

# పరీక్షల కొత్త షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ గ్రూప్ - 2 పరీక్షల షెడ్యూల్ విడుదల అయింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించనున్నట్లుగా టీజీపీఎస్సీ ప్రకటించింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో తెలంగాణ గ్రూప్ 2 పరీక్షను ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్స్‌లో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు మొదటి పేపర్ పరీక్ష ఉండనుంది. సాయంత్రం 3 గంటల నుంచి నుంచి 5 గంటల వరకు రెండో పేపర్ పరీక్ష ఉంటుంది. గ్రూప్ 2 పేపర్ 1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ పై పరీక్ష 6లో ▶

### దేశంలోనే తొలిసారిగా..

# ఒకేరోజు గ్రామసభలు

- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరో కీలక నిర్ణయం
- ఏపీవ్యాప్తంగా 13 వేలకుపైగా పంచాయతీల్లో ఒకేరోజు గ్రామసభలు
- ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టాల్సిన పనులపై చర్చ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా తన మార్కు చూపిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గతంలో ఎన్నడూ లేని స్థాయిలో పంచాయతీలకు నిధులు కేటాయించారు పవన్. స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునేందుకు పంచాయతీలకు ఇచ్చే నిధులను వంద నుంచి పదివేలు, 250 నుంచి 25 వేలకు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు నిధులు కూడా విడుదల చేశారు. తాజాగా పవన్ కళ్యాణ్ మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒకేరోజు 13 6లో ▶

### ఆ కంపెనీలను

# వదిలిపెట్టబోం

- ఫ్యాక్టరీల్లో సేఫ్టీ కోసం చంద్రబాబు కీలక నిర్ణయం
- రియాక్టర్ పేలుడు ఘటనపై ఉన్నత స్థాయి కమిటీ
- ఎవరు తప్పు చేసిన వదిలిపెట్టబోమని స్పష్టం



**అనకాపల్లి (ప్రశ్న న్యూస్)** అచ్యుతాపురం ఏపీ సెజ్‌లోని ఎసెన్సియా ఫార్మా అనే కంపెనీలో జరిగిన రియాక్టర్ పేలుడు ఘటనపై ఉన్నత స్థాయి కమిటీ ఒకదాన్ని ఏర్పాటు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలో భద్రత ఏ స్థాయిలో ఉందో, ప్రమాదానికి గల కారణాలతో పూర్తి నివేదిక పరిశీలిస్తామని అన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావడమే కాకుండా ప్రజల భద్రత కూడా తమకు ప్రథమ ప్రాధాన్యం అని అన్నారు. రెడ్ కేటగిరి పరిశ్రమలు తప్పకుండా సేఫ్టీ అడిట్ జరిపించాలని సీఎం వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికే ఉన్న పరిశ్రమల నిర్వహణపై కూడా ఒక ఎంక్వైరీ కమిటీని వేస్తున్నామని అన్నారు. గత ఐదేళ్లుగా పరిశ్రమలను జగన్ ప్రభుత్వం లూటీ చేసిందని అందుకే ప్రమాదాలు ఎక్కువయ్యాయని అన్నారు. ఎంక్వైరీ కమిటీ రిపోర్టు ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. అచ్యుతాపురం సెజ్‌లో జరిగిన ప్రమాదం విషయంలో 6లో ▶

### రేవంత్ - రాహుల్ మధ్య

# చాలా విభేదాలు

## - కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు

- కొండారెడ్డిపల్లిలో 100 శాతం రుణమాఫీ జరిగినట్లు నిరూపించాలని సవాల్ విసిరానన్న కేటీఆర్
- ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్
- ఆరు గ్యారెంటీలు, హామీలపై కాంగ్రెస్ నేతలకు మాట్లాడే సత్తా లేదని విమర్శ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రుణమాఫీ పైన తదుపరి కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రుణమాఫీ పూర్తయ్యేదాకా కాంగ్రెస్ పార్టీ పైన పోరాటం చేస్తామని గ్రామస్థాయిలో కూడా రుణమాఫీపై పోరాట కార్యక్రమాలను చేపడతామని అన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో చేసిన అన్ని రకాల నిరసనలు మళ్లీ చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు పోతుందనుకోవడం లేదని కేటీఆర్ అన్నారు. ముందు నుయ్యి, వెనక గొయ్యి అన్నట్లుగా ఆ పార్టీ పరిస్థితి తయారైందని అన్నారు. విలేకరులతో కేటీఆర్ చిట్ చాట్ చేశారు. “ఆరు గ్యారంటీల అమలు పైన కూడా బీఆర్ఎస్ పోరాటాన్ని కొనసాగిస్తుంది. రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వచ్చేదాకా పోరాటం కొనసాగిస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వము రుణమాఫీ పేరు చెప్పి రైతులను మోసం చేస్తోంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క 6లో ▶

### ఫార్మా ప్రమాద బాధితులకు

# సీఎం చంద్రబాబు పరామర్శ

- మృతుల కుటుంబాలకు కోటీ
- తీవ్ర గాయాలపాలైన వారికి రూ.50లక్షలు పరిహారం
- స్వల్ప గాయాలైన వారికి రూ.25లక్షల పరిహారం

6లో ▶



# రేషన్ కార్డుదారులకు రేవంత్ సర్కార్ శుభవార్త

- తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం పంపిణీ
- సన్నబియ్యం పంపిణీతో పాటు గోధుమలు కూడా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని రేషన్ కార్డుదారులకు రేవంత్ రెడ్డి సర్కార్ శుభవార్త వినిపించింది. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తెల్ల రేషన్ కార్డు ఉన్న వాళ్లందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అయితే సచివాలయంలో సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సన్నబియ్యం పంపిణీతో పాటు రేషన్ బియ్యం సరఫరాలో అక్రమాలు లాంటి 6లో ▶

# సీఎం రేవంత్ మాట తప్పారు



## - యాదాద్రిలో పాప పరిహారం చేశా

**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** ఆగస్టు15 లోగా రైతులందరికి రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మీ నర్సింహాస్వామి మీద ఒట్టు పెట్టి మాట తప్పారని మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి పాప పరిహారం కోసం, తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం టెంపుల్ టూర్ కార్యక్రమం చేపట్టి పాప పరిహారం చేస్తామని అన్నారు. ఈ మేరకు నేడు యాదాద్రి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన హరీష్ రావు స్వామి సమక్షంలో పాప పరిహారం చేశానని చెప్పారు. టెంపుల్ టూర్‌లో భాగంగా రేవంత్ తప్పుడు ఒట్లకు ప్రజలను శిక్షించొద్దని ఆ నృసింహుడిని 6లో ▶

### వక్ఫ్ బిల్లుపై

# తేల్చేసిన జగన్

## - బీజేపీతో కయ్యానికి రెడీ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** కేంద్ర చట్టం ద్వారా ఏర్పాటైన వక్ఫ్ బోర్డులో మార్పులు చేయడంతో పాటు వక్ఫ్ ఆస్తుల యాజమాన్య హక్కులు తేల్చే లక్ష్యంతో ఎన్డీయే సర్కార్ లోక్ సభలో ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు ఆదిలోనే చుక్కెదురైంది. ఈ బిల్లును విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో చేసేది లేక జాయింట్ పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపింది. అయితే ఈ బిల్లును వ్యతిరేకించిన విపక్షాల్లో వైసీపీ కూడా ఉంది. గురువారం ముస్లిం పెద్దలతో భేటీ అయిన వైసీపీ అధినేత జగన్ వక్ఫ్ బిల్లుపై తమ పార్టీ వైఖరిని స్పష్టం చేశారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో ముస్లిం నాయకులతో సమావేశమైన 6లో ▶

### ప్రాణాంతకంగా మారుతున్న

# డెంగ్యూ ఫీవర్

## - తెలంగాణలో భారీగా కేసులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో వర్షాలతో పాటు డెంగ్యూ ఫీవర్ కూడా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఆగస్టు నెలలో తొలి పద్దెనిమిది రోజుల్లోనే అధికారికంగా 1624 మందికి డెంగ్యూ సోకినట్లుగా నిర్ధారణ అయింది. ఇందులో సగం ఒక్క హైదరాబాద్‌లోనే నమోదయ్యాయి. తర్వాత వరంగల్‌లో డెంగ్యూ బాధితులు ఎక్కువగా ఉన్నారు. కొంత ప్రాణాలు కూడా కోల్పోతున్న ఘటనలు నమోదవుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లో టెస్టులు 6లో ▶

# లంచగొండి తహశీల్దార్, అర్.ఐ లను సస్పెండ్ చెయ్యండి

**అవినీతికి పాల్పడి బోర్ బండిని వదిలేశారు**








కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) వాల్టా చట్టానికి బాలానగర్ తహశీల్దార్, రెవెన్యూ ఇనస్పెక్టర్ ఇద్దరూ తూట్లు పొడుస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా వేస్తున్న బోర్ లను అడ్డుకోవాల్సిన అధికారులు అవినీతికి పాల్పడుతూ వేలల్లో డబ్బులు దండుకుని ఎటువంటి చర్యలు చేపట్టకుండా, బోర్ బండిని సీజ్ చెయ్యకుండా వదిలేస్తున్నారు. బాలానగర్ ప్రాంతంలోని రాజుకాలనిలోని మసీదు వీధిలో ఎటువంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా బోర్ వేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. విషయాన్ని ఉదయం 11 గంటల ప్రాంతంలో బాలానగర్ మండల తహశీల్దార్ వై.శ్రీనివాసులుకు ఫోన్ ద్వారా, వాట్స్ అప్ లో ఫోటోలు పంపి ఫిర్యాదును తెలియజేశారు. అప్పటి నుండి సాయంత్రం 7 గంటల వరకు అక్రమంగా బోర్ నడుస్తూనే ఉంది. మధ్యలో వచ్చిన సిబ్బంది బోర్ బండిని అర్.ఐ.నాగమణి తీసుకుని రమ్మని ఆదేశించారని చెప్పాడు. నడుస్తున్న బోర్ బండిని నిలుపుదల చేశాడు. అక్రమంగా బోర్ వేసుకుంటున్న వ్యక్తి బాలానగర్ మండల కార్యాలయంలోని డిప్యూటీ తహశీల్దార్ శ్రీదేవిని కలిశాడు. ఏం జరిగిందో ఏమో కానీ కొద్ది సేపటికే మళ్ళీ బోర్ డ్రిల్లింగ్ ప్రారంభం అయింది. మధ్యాహ్నం నుండి బాలానగర్ మండల తహశీల్దార్ కు, రెవెన్యూ ఇనస్పెక్టర్ కు ఫోన్ లు, వాట్స్ ఆప్ కు, మెసేజ్ లు పెట్టినా స్పందించడం లేదు. సో అర్థం అయింది ఎంది అంటే స్థానికులు కొందరు ఇప్పుడే అధికారులు వచ్చి పోయారు, ఒక ప్లాస్టిక్ కవర్లో డబ్బుల కట్టలు తీసుకుని వెళ్ళడం చూశామని చెప్పడంతో ఆవక్కయ్యాము. అవినీతి రెవెన్యూ అధికారులు ఉన్నంత కాలం, అధికారులు లంచాలకు మరిగినంత కాలం అక్రమంగా బోర్ లు నడుస్తూనే ఉంటాయి. సాయంత్రం 6.30 గంటల సమయంలో రెవెన్యూ ఇనస్పెక్టర్ నాగమణి బోర్ వేసే స్థలానికి వచ్చానని, బోర్ ను నిలిపేశామని అబద్ధాలు చెప్పింది. తీరా అక్కడకు వెళ్లి చూస్తే బోర్ ఇంకా నడుస్తూనే ఉంది. అంతకు ముందు సాయంత్రం అయ్యేసరికి వస్తాను అంటే అప్పుడు బోర్ బండి వెళ్ళిపోతుందని చెబితే, లేదు లేదు బోర్ బండి ఫోటో పంపితే దాని పై ఉన్న నెంబర్ తో కేసు నమోదు చేసి ఫైన్ తప్పు కుండా వేస్తామని అర్. ఐ స్పష్టం చేసింది. బాలానగర్ మండల తహశీల్దార్ వై.శ్రీనివాసులు, అర్.ఐ. నాగమణి వాళ్ళ విధులు సక్రమంగా నిర్వహించకుండా అవినీతి, అక్రమాలకు పాల్పడి, అక్రమంగా బోర్ వేస్తున్న వ్యక్తుల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు లంచంగా తీసుకుని, ఎటువంటి అనుమతులు లేకుండా బోర్ వేసిన బోర్ బండిని సీజ్ చెయ్యకుండా తప్పించిన వ్యవహారం స్థానికంగా తీవ్ర చర్చ నియాంశం అయింది. లంచగొండి తహశీల్దార్, అర్ ఐ లను తక్షణమే విధులు నుండి సస్పెండ్ చెయ్యాలని స్థానికులు కోరుతున్నారు.

# హెల్మెట్ పై అవగాహన కల్పించిన ఏఎస్ఐ రాజేంద్రప్రసాద్



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రజలకు, ద్విచక్ర వాహనాలు నడిపే వారికి హెల్మెట్ పై అవగాహన కల్పించిన ఏఎస్ఐ రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ ప్రాణం ఎంతో విలువైనది దాన్ని మనము హెల్మెట్ ఉపయోగించి రక్షించుకోవాలని ప్రజలకు వివరించారు. పోలీసులు ఎన్నిసార్లు చెప్పినా ప్రజలు పట్టించుకోవడంలేదని, మండల కేంద్రంలో ద్విచక్ర వాహన చోదకులను అపి మరి హెల్మెట్ యొక్క ఆవశ్యకత, ప్రయోజనం గురించి ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఇప్పటినుండి ఎవరైనా వాహన చోదకులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే వారికి జరిమానా విధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తో పాటు కానిస్టేబుల్ రవీందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయండి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకై ముఖ్యమంత్రికి విజ్ఞప్తి**



పటాన్‌చెరు (ప్రశ్న న్యూస్) ఇటీవల ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో అమలు చేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిల్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ గౌడ్,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్,ఎమ్మెల్యేలు వేముల వీరేశం,కవ్వంపల్లి సత్యనారాయణ,కాలె యాదయ్య,లక్ష్మీకాంతారావు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు,మాజీ ఎంపీ పసునూరి దయాకర్ తదితరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వర్గీకరణ అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశంలో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని తెలిపారు.రాష్ట్రంలో వర్గీకరణ విధానాన్ని అమలు చేస్తే దళిత జాతికి పూర్తి న్యాయం చేసినట్లు అవుతుందని తెలిపారు.

# రైతుల పక్షాన బిఆర్ఎస్

**పటాన్‌చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్**

**ప్రభుత్వం రైతులందరికి రుణమాఫీ చేయాలంటూ జాతీయ రహదారిపై ధర్నా**





పటాన్‌చెరు (ప్రశ్నన్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికి రుణమాఫీ చేయాలంటూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో పటాన్‌చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పటాన్‌చెరు జాతీయ రహదారిపై ధర్నా చేపట్టి ప్రభుత్వ వైఖరి పట్ల నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నికల సమయంలో ఇష్టం వచ్చినట్లుగా అమలు కాని హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు.రైతులందరికి రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఆనాడు ప్రగల్భాలు పలికిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కొంతమందికి మాత్రమే రుణమాఫీ చేసి మిగిలిన రైతులందరికి తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. అర్హులై ఉండి కూడా రుణమాఫీ జరగని రైతులంతా తీవ్ర ఆవేదనలో ఉన్నారని వారికి న్యాయం జరిగే వరకూ రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి రైతులందరికి రుణమాఫీ జరిగేలా ఒత్తిడి తెస్తామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనతో రాష్ట్ర అభివృద్ధి కొద్ది నెలల్లోనే కుంటుపడిందని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెట్టు కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో 111వ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, గోవర్ధన్, తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య ,బిఆర్ఎస్ నాయకులు శ్రీధర్ చారి, బిఆర్ఎస్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, పలు గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

**- కూకట్ పల్లి జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని జనసేన పార్టీ కార్యాలయంలో 5వ ఫేజ్ దగ్గర డాక్టర్ పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మెగా అభిమానులు మరియు జనసైనికులు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ చిరంజీవి కేవలం సినిమాలే కాకుండా సేవా మార్గంలోనూ రక్తదానం, నేత్రదానం ద్వారా ఎంతో మందికి జీవితాన్ని ప్రసాదించారని తెలిపారు. ఐ అండ్ బ్లడ్ బ్యాంకు ద్వారా సమాజానికి ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసైనికులు వీర మహిళలు, మెగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) పోలీస్ స్టేషన్ పరిధిలో కల నేర ప్రవృత్తి కల వారిని ప్రతి రోజు తనిఖీ చేయాలి తరచూ నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలుతాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు. అంకితభావంతో విదులు నిర్వర్తించాలి కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలి, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలిబాధితులకు న్యాయం జరుగుతుందని నమ్మకం కలిగించాలి ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డిఈ రోజు జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మెదక్ రూరల్ సర్కిల్ పరిదిలోని కొల్చారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అక్కడి పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను కొల్చారం ఎస్.ఐ శ్రీ. మహమ్మద్ గౌస్ జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ కి వివరించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ కి మెదక్ రూరల్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీ.రాజశేఖర్ రెడ్డి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలసి మొక్కలు నాటి అధికారులకు పలు సూచనలు చేస్తూ పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలని పోలీస్ స్టేషన్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాలు, సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు పెండింగ్లో తీవ్రమైన నేరాల సి.డి ఫైల్స్, స్థిరాస్థి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు.

అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో కల నేర ప్రవృత్తి కల వారిని ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని సిబ్బంది అంకితభావంతో విదులు నిర్వర్తించాలని కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు.అలాగే ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియామాలు పాటించాలని తాగి వాహనాలు నడపవద్దని అన్నారు. అలాగే బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డి.ఎస్.పి.శ్రీ.ప్రసన్న కుమార్,మెదక్ రూరల్ సిఐ. శ్రీ.రాజశేఖర్ రెడ్డి పోలీస్ స్టేషన్ సింబ్బంది తదితరు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ పై ఫోకస్

## ర్యాగింగ్ కు పాల్పడిన ప్రోత్సహించిన చట్టప్రకారం నేరం. ములుగు ఎస్పి శబరీష్



ములుగు (ప్రశ్న న్యూస్) జిల్లా ఎస్ పి శబరిష్ ర్యాగింగ్ వ్యతిరేక ప్రచారంలో భాగంగా గోడపత్రికను ఆవిష్కరించారు. ఎస్పీ మాట్లాడుతూ పాఠశాలల్లో కళాశాలలో చదువుకునే పై




తరగతి (సీనియర్ )విద్యార్థులు తమ క్రింది తరగతి (జూనియర్ ) విద్యార్థులను వేధించడం దుశించడం కొట్టడం అగౌరవపరచడం మానసికంగా, శారీరకంగా / లైంగికంగా వేదించడం అమర్యాదగా ప్రవర్తించడం నేరపూరీత ఉద్దేశం కలిగి ఉండడం, వారిని నిరోదించడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించడం,ఆర్థిక దోపిడి అనగా డబ్బులు లాక్కోవడం లేదా బలవంతంగా ఖర్చు పెట్టించడం వంటి చర్యలను ర్యాగింగ్ గా పరిగణించబడతాయని తెలియచేసారు. ర్యాగింగ్ కు పాల్పడే విద్యార్థి పై చర్యలు తీసుకోబడతాయి.పాఠశాల లేదా కళాశాలలో అడ్మిషన్ రద్దు చేయబడుతుంది.పాఠశాల / కళాశాల నుండి సస్పెండ్ చేయబడును.పోలీస్ విచారణకు గురి అవుతారు నిరూపణ అయితే ర్యాగింగ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి తద్వారా భవిష్యత్ ను తమ జీవన ప్రగతిని కోల్పోతారని కావున ఎవరు కూడా ర్యాగింగ్ పాల్పడవద్దని తోటి విద్యార్థులను గౌరవించి తమ తల్లిదండ్రుల ఆశయాలను కళలను సహకారం చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎస్పీ తెలియజేశారు. పోలీస్ శాఖ ద్వారా ర్యాగింగ్ నిర్మూలించడానికి చేపట్టిన చర్యలు.పాఠశాలలు కళాశాల వద్ద మఫ్టీలో పోలీస్ అధికారులచే నిఘా.ర్యాగింగ్ కు వ్యతిరేకంగా పాఠశాలలో కళాశాలలో పోలీస్ అధికారి ద్వారా అవగాహన కార్యక్రమాల నిర్వహణ.ర్యాగింగ్ వ్యతిరేక ప్రచారంలో విద్యార్థులు తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలని ర్యాగింగ్ ని నిర్మూలించాలని ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే ములుగు పోలీసు వారికి 8712670120 నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి ములుగు మహేష్ బి గితే ఐపిఎస్, డీఎస్పీ ములుగు రవీందర్, ఆర్ ఐ అడ్మిన్ వెంకటనారాయణ పాల్గొన్నారు.

# చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంపు



పోలవరం (ప్రశ్న న్యూస్) జంగారెడ్డిగూడెం సాయి స్ఫూర్తి హాస్పటల్ చిరంజీవి యువత ఆధ్వర్యంలో మేగా బ్లడ్ క్యాంపు కార్యక్రమం చేపట్టటం జరిగిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుహాజరు కావడం జరిగిందిఈ కార్యక్రమం లో చాలా మంది రక్తదానం చెయ్యడం జరిగిందిబాలరాజు మాట్లాడుతూ యువత మరియు జనసైనికులు రక్త దానం చెయ్యడం చాలా సంతోషం గా ఉంది. అలాగే మరెన్నో సేవ చేస్తున్నారు ఇలాంటి సేవ కార్యక్రమాలు కొనసాగుతూనే ఉండాలని కోరుకున్నారుఇంతటి మహోత్తర కార్యక్రమం చేసిన చిరంజీవి యువత ను అభినందిచారుఈ కార్యక్రమం లో వలవల తాతాజీ మద్దాల ప్రసాద్ఉక్కుర్తి సీతారామ్ కటారి సీతారామ్ మంగరాజుమద్దు తేజ చిరంజీవి యువత జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతు రుణమాఫీ కోసం రోడెక్కిన రైతన్నలు..!!

### పురుగుల మందుతో
### మహిళా ఆత్మహత్య ప్రయత్నం
### అడ్డుకున్న కొల్చారం పోలీసులు





మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ కొల్చారం మండలం ప్రధాన రహదారిపై మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ మండల యువజన అధ్యక్షుడు సంతోష్ రావు ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవటంతో ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతూ మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదనికార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారన్నారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను ఆయోమయానికి, ఆవేదనకు గురి చేయటమేమిటనీ ప్రశ్నించారు. రైతు రుణమాఫీ జరగక ఆందోళన చేస్తున్న రైతులకు అండగా ఉండాల్సింది పోయి మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను మరింత గందరగోళానికి గురి చేసిన విధంగా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరికి కారణంగా లక్షలాది మంది రైతన్నలు రోజు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకి రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని వెంటనే చేయాలని ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ 50 శాతం చేశారని, రుణమాఫీపై ముఖ్యమంత్రి ఒక మాట,మంత్రులు మరో మాట చెప్తున్నారని విమర్శించారు.

రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు.లక్షలాది మంది రైతన్నలకు అండగా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వం పైన ఒత్తిడి చేస్తాం,రైతన్నలకి ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందే వరకు భారత రాష్ట్ర సమితి తరఫున ప్రభుత్వం పైన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ రైతులకిచ్చిన రూ 2 లక్షల రుణమాఫీ చేయాలి.కేసీఆర్ పాలన లో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాం.అమలు కానీ హామిలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.ప్రజలను భ్రమలో పెట్టి ఓట్లు వేయించుకుంది. రైతుల పట్ల రేవంత్ మొసలి కన్నీరు కారుస్తున్నారు,ఋణ మాఫీ కానీ రైతులు రోడ్లు ఎక్కుతున్నారు.రుణమాఫీ ఎగ్గొట్టే ఆలోచనలో కాంగ్రెస్ సర్కార్ ఉంది.కేసీఆర్ రూ 17 వేల కోట్లు ఇస్తే ఒక లక్ష రుణమాఫీ అయింది, కేసీఆర్ రైతుల పక్షపాతి.రైతుల రుణమాఫీ కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తాం.ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటిల అమలు కోసం బీఆర్ఎస్ ఉద్యమిస్తోంది. రైతు భీమా పథకానికి సంబంధించి ప్రభుత్వం ఇంత వరకు రెన్యూవల్ చేయలేదు.క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ తప్పిదాలను బీఆర్ఎస్ శ్రేణులు రైతులకు వివరించాలి అని అన్నారు.

**- మండల యువజన అధ్యక్షులు సంతోష్ రావు మాట్లాడుతూ**

రైతులను రోడ్లపైకి తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పతనం మొదలైందని అన్నారు. ఎన్నికల ముందు తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలిచాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు నేడు గుర్తిస్తున్నారని చెప్పారు. తప్పుడు లెక్కలతో రుణమాఫీ చేయకుండా మాయ చేస్తున్నారని ఆరోపించారు. రైతులు తీసుకున్న రుణాలు చేసిన మాఫీకి ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు ఎలాంటి పొంతనలేదని మండిపడ్డారు . కెసిఆర్ గారిని నమ్మినన్నంత వరకు రాష్ట్రంలో రైతులకు ఏ కష్టం రాలేదు కాంగ్రెస్ మాటలతో ప్రజలు నిండా మునిగారన్నారు.

రుణమాఫీ కానీ రైతుల ప్రక్షాళన నిలిచి తప్పకుండా రైతులందరికీ రుణమాఫీ అయ్యేవరకు రైతుల పక్షాన నిలుస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌరీ శంకర్ మండల యువజన అధ్యక్షుడు సంతోష్ రావు , మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ , మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్, ఆయా గ్రామ సర్పంచులు , ఎంపీటీసీలు , సొసైటీ చైర్మన్లు , ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మరియు టిఆర్ఎస్వి యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## హర్యానాలో కాయ్ జాతీయ కరాటే పోటీలలో తెలంగాణకు బంగారు పతకం సాధించిన మెట్టు హాసినిని సన్మానించారు



మంథని (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జి ఈనెల 16 17 18 తేదీలలో హర్యానాలోని పంచకుల ఒలంపిక్ భవన్లో నిర్వహించిన కాయి జాతీయ కరాటే పోటీలలో 17 సంవత్సరాలు 68 కేజీలు కుమితి విభాగంలో మెట్టు హాసిని తెలంగాణకు బంగారు పతకం సాధించింది ఈ సందర్భంగా గురువారం రోజున మర్రివాడలోని కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య ఇంటి వద్ద తెలంగాణకు బంగారు పతకం సాధించి పెట్టిన పెట్టు హాసినిని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా కిషన్జీ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతిరోజు నిత్యం మహిళలపై జరుగుతున్న అత్యాచారం దాడులు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్క విద్యార్థిని కరాటే నేర్చుకోవాలని విద్యార్థులకు తల్లిదండ్రులకు సూచించారు ఈ కార్యక్రమంలో జపాన్ సితోరియు కరాటే అకాడమీ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు గుంటిపల్లి సమ్మయ్య రాష్ట్ర రిఫరీ కమిషన్ కావేటిసమ్మయ్య పిటి లక్ష్మణ్ ఇన్స్ట్రక్టర్స్ నాగెల్లి రాకేష్ కావేటిశివ గణేష్ విష్ణు హర్షవర్ధన్ భవాని సాత్విక్ ఎండి షరీఫ్ కరాటే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## రుణమాఫీ పేరుతో రేవంత్ సర్కార్ మోసం.

### పూటకో మాటతో మభ్యపెడుతున్న పాలకులు చెప్పేది
### కొండంత చేసింది గోరంత మాత్రమే
### బీఆర్ఎస్ నేతలను దూషించడమే సీఎం ఏజెండ
### వందశాతం రుణమాఫీ చేసి చిత్తశుద్దిని చాటుకోవాలి
### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్





మంథని ( ప్రశ్న న్యూస్) వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ రైతులను ప్రజలను, దేవుళ్లను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలనే డిమాండ్తో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం మంథని ప్రధాన చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ సర్కార్ ఇప్పటి వరకు కేవలం పావలా వంతుకూడా మాఫీ చేయలేదన్నారు. ఒకవైపు రుణమాఫీ చేయకపోగా రైతుబంధు ఊసే ఎత్తడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూ.49వేల500 కోట్ల రుణాలు ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.40వేల కోట్ల రుణమాఫీకి అంచనా వేసిందని, క్యాబినెట్లో రూ.31వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి బడ్జెట్లో రూ.26వేల కోట్లు కేటాయించారని అన్నారు. అయితే ఇప్పటి వరకు రూ.17 వేల933కోట్లు విడుదల చేసినట్లు చెప్తున్న ప్రభుత్వం రైతుల ఖాతాల్లో మాత్రం రూ.7వేల500కోట్లు మాత్రమే వేసిందన్నారు. అంతేకాకుండా డెప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రూ.31వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పి సాయంత్రం బ్యాంకర్స్ మీటింగ్లో మాత్రం రూ.7వేల500కోట్లు అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలా పూటకో మాట చెప్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రుణమాఫీని తప్పుతోవ పట్టించాలనే ఆలోచనతో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ను అసభ్యపదజాలంలో దూషిస్తున్నారని, బీఆర్ఎస్ నేతలను దూషించడమే సీఎం రేవంత్రెడ్డి ఏజెండా అని ఆయన విమర్శించారు. అంతేకాకుండా రుణమాఫీ చేశాం మాజీ మంత్రి హరీష్రావు రాజీనామా చేయాలని సీఎం రేవంత్రెడ్డి మాట్లాడుతుంటే మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు మాత్రం రుణమాఫీ చేస్తున్నం రైతులు ఆందోళణ చెందవద్దని చెప్తున్నాడని, ఇందులో ఎవరి మాట నమ్మాలని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో నీచమైన పాలన కొనసాగుతోందని, తాము ఇక్కడ ధర్నా చేస్తుంటే సమయం లేదంటూ సీఐ ఆంక్షలు పెడుతున్నాడని, పోలీసుల బెదిరింపులు, కేసులకు భయపడేది లేదన్నారు. పోలీసులకు చిత్తశుద్ధి ఉంటే ఆనాడు మానీఫెస్టో హామీలు ఇచ్చి మోసం చేసిన సీఎం రేవంత్రెడ్డి, మానీఫెస్టో కమిటి చైర్మన్ మంథని ఎమ్మెల్యేలపై చీటింగ్ కేసు పెట్టాలని, రాజ్యాంగాన్ని అవమానపర్చిన ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసిన వారిపై కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనాడు పోచారం శ్రీనివాసరెడ్డికి కేబినెట్ హోదా ఇవ్వడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయ రంగాన్ని ఎలా అణిచివేయాలనే కుట్రలో బాగంగా వ్యవసాయ సలహదారుగా కేబినెట్ హోదా ఇస్తున్నారని ఆయన విమర్శించారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేసినందుకు క్షమాపణలు చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏ గోలపు శంకర్ గౌడ్, ఏల్పుల గట్టయ్య, తగరం శంకర్ లాల్, కనవేన శ్రీనివాస్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నార

# ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై
# సలహాలను అందజేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### నిపుణులు అందించిన ప్రతి సలహాను
### సిసిఎల్ఏ కు నివేదిస్తాం
### నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా
### బిల్లు పై చర్చ కార్యక్రమం నిర్వహించిన
### జిల్లా కలెక్టర్








మంథని ( ప్రశ్న న్యూస్)భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై సలహాలు సూచనలను అందజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అడిషనల్ కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, డిసిపి ఎం.చేతనతో కలిసి రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు, విద్యావేత్తలు, న్యాయవాదులు నిపుణులతో నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై చర్చ కార్యక్రమం నిర్వహించారు. నూతన ఆర్వోఆర్ చట్టం 2024 ముసాయిదా బిల్లు లో పేర్కొన్న అంశాలు, ఈ బిల్లు తీసుకురావడంలో గల ఉద్దేశం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం నూతన ఆర్వోఆర్ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దేశంలో వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమమైన భూ రికార్డుల నిర్వహణను పరిశీలించిన నిపుణుల బృందం నూతన ఆర్వోఆర్ 2024 ముసాయిదా బిల్లును రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. నూతన చట్టం రూపకల్పనలో విస్తృతంగా ప్రజలను భాగస్వామ్యం చేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. భూ రికార్డుల నిర్వహణకు మెరుగ్గా ఉండే విధంగా ముసాయిదా బిల్లు పై రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు ( రిటైర్డ్%ఉ% సర్వీస్) తమ సూచనలను అందజేయాలని కలెక్టర్ కోరారు. నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై సలహాలు సూచనలు ఏమైనా ఉంటే రాతపూర్వకంగా 2,3 రోజులలో కలెక్టరేట్ కార్యాలయానికి అందిస్తే, వాటిని ఒక నివేదిక రూపంలో సిద్ధం చేసి తుది చట్ట రూపకల్పన కోసం సీసీఎల్ఏ కు అందజేస్తామని కలెక్టర్ అన్నారు. చర్చ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు సుదర్శన్, శంకరయ్య, న్యాయవాదులు శశి భూషణ్ సాయిల్ రెడ్డి , టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్ తమ సూచనలు సలహాలు తెలిపారు. గ్రామంలోని ఆబాది భూముల రికార్డులు అప్డేట్ చేయాలని, సాధా బైనమా భూముల రిజిస్ట్రేషన్ రుసుం వసూలు చేయాలని, పోజిషన్ కాలం ఉండాలని, అప్పిలేట్ అథారిటీ ఆర్డిఓ స్థాయిలో ఉండాలని అన్నారు. చర్చ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి తహసిల్దార్ రాజ్ కుమార్ నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై పలు సూచనలు చేశారు. 1971 సంవత్సరంలో ఆర్వోఆర్ చట్టం తెస్తే 1989 లో రూల్స్ అందించారని, 2020 ఆర్వోఆర్ చట్టానికి ఇప్పటివరకు రూల్స్ తయారు చేయలేదని, నూతన ఆర్వోఆర్ చట్టం 2024 అమలు చేసిన నెలరోజుల లోపల రూల్స్ రూపొందించాలని తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలు కోసం ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, భూ సమస్యల అప్పిలేట్ అథారిటీ జిల్లా స్థాయిలోనే ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ చర్చ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, వి.హనుమా నాయక్, తహసిల్దార్ లు, నిపుణులు, న్యాయవాదులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మల్లన్న సన్నిధిలో హుండీల లెక్కింపు



శ్రీశైలం (ప్రశ్న న్యూస్)హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి . రూ.3,22, 53, 862/- లు నగదు రబడిగా లభించింది.కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 20 రోజులలో ( 02.08.2024 నుండి 22.08.2024 ) వరకు సమర్పించడం జరిగింది.అలాగే ఈ హుండీలో 150 గ్రాముల, 100 మిల్లీగ్రాముల బంగారం, 5 కేజీల, 250 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా 746 యుఎస్ఏ డాలర్లు, 20 యూరోలు, 1- 125%-% కెనడా డాలర్లు, 70 యుకె పౌండ్స్, 26 - సింగపూర్ డాలర్లు, 50 2 %-% ఖతార్ రియాల్స్, 1 - ఓమన్ రియాల్స్, 50- ఆస్ట్రేలియా డాలర్లు మొదలైన ఈ హుండీల లెక్కింపులో లభించాయి. మలేషియా రింగిట్స్ యూ.ఏ.ఈ ధిర్హామ్స్ విదేశీ కరెన్సీ కూడాపటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి రమణమ్మ, పలువురు శాఖాధిపతులు, పాల్గొన్నారు. ఆయా విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

## శ్రీ నాగలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేకం

**- విగ్రహ ప్రతిష్టలో సర్పంచ్ యాకసిరి గోపాలయ్య కుటుంబ సభ్యులు**

**- తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు టి బాబు నాయుడు**

**- శివ నామ స్మరణతో మారుమోగిన తిరుమల పూడి శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయం**





ఓజిలి ( ప్రశ్న న్యూస్) ఓజిలి మండల పరిధిలోని తిరుమలపుడి గ్రామాల్లో నాగలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలపూడి సర్పంచ్ యాకసిరి గోపాలయ్య, కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు టి బాబు నాయుడు, దాతలు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు. స్వామీ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మ శిలాఫలకాన్ని ఆవిషరించారు. అనంతరం భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం సర్పంచ్ యాకసిరి గోపాలయ్య నిర్వహించి భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాకసిరి గోపాలయ్య మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి , ధ్వజ స్తంభానికి, దేవుళ్ళ విగ్రహ ప్రతిష్టలకు సహకరించిన దాతలకు, గ్రామ ప్రజలకు, భక్తులకు, ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ గ్రామ ప్రజలు, మండల ప్రజలు, దాతలు, భక్తులు రైతులుసుభిక్షంగా ఉండాలని నీ ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దాతలు తిరుమలపుడి గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అవకతవకలకు పాల్పడుతున్న ఈవో పై చర్యలు తీసుకోవాలి

### ఉజ్జయిని మహంకాళి ఆలయ ఈవో పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు మహంకాళి దేవాలయ చైర్మన్ ఫిర్యాదు



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) ఏకపక్షంగా వ్యవహరిస్తూ అనేక అవకతవకలకు పాల్పడుతున్న సికింద్రాబాద్ లోని ప్రముఖ దేవాలయం శ్రీ ఉజ్జయిని మహాకాళి ఆలయ ఈవో గుత్తా మనోహర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ సురిటి కామేశ్వర్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు వెస్ట్ మారేడ్ పల్లి లోని కార్యాలయంలో ఒక వినతిపత్రాన్ని అందజేశారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, తమతో చర్చించకుండానే ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని వినతిపత్రం లో వివరించారు. ఆలయ ఆదాయ, వ్యయాలకు సంబంధించిన వివరాలను ఎన్నిసార్లు అడిగినా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. అంతేకాకుండా తనకు అనుకూలంగా వుండే వ్యక్తులకు అర్హత లేకున్నా కీలకమైన బాధ్యతలు అప్పగిస్తున్నారని ఎమ్మెల్యే కు పిర్యాదు చేసారు. ఆషాడ బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం నుండి వచ్చిన నిధుల ఖర్చుకు సంబంధించిన వివరాలను కూడా ఇప్పటి వరకు తెలపలేదన్నారు. ఈవో వైఖరి కారణంగా ఆలయ ప్రతిష్ట దెబ్బతినే ప్రమాదం ఉందని తెలిపారు. ఈవో విధానాల కారణంగా భక్తులు కూడా ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఈవో పై తగు చర్యలు తీసుకొని ఆలయ ప్రతిష్టను కాపాడాలని కోరారు.

# భద్రాద్రిలో పొదెంకు అపూర్వ స్వాగతం

- మహిళలు మంగళహారతులు
పట్టణంలో భారీ ర్యాలీ
కదం తొక్కిన కాంగ్రెస్ కాంగ్రెస్ శ్రేణులు
పొదెంకు ఘనంగా పౌర సన్మానం
కాంగ్రెస్ జెండానే పొదెం ఎజెండా
కార్యకర్తల రుణం తీర్చుకుంటా పొదెం

భద్రాచలం (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతల స్వీకరించి తొలిసారిగా భద్రాచలం వచ్చిన ఏఐసీసీ సభ్యులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కి కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం పలికారు తొలుత బ్రిడ్జి సెంటర్ కు చేరుకున్న పొదెం కు మంగళ హారతులు పట్టి ఘనంగా స్వాగతించారు.వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల భారీ జన సందోహం నడుమ పొదెంను ఓపెన్ టాప్ జీపుపై ఊరేగింపుగా బ్రిడ్జి సెంటర్, అంబేద్కర్ సెంటర్, చర్ల రోడ్డు మీదుగా కేకే ఫంక్షన్ హాలుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున టపాసులు కాల్చి నాయకులు, కార్యకర్తలు, తమ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేకే ఫంక్షన్ హాల్లో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అధ్యక్షతన పౌర సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణానికి చెందిన ప్రముఖులు 'పొదెం'ను ఘనంగా సన్మానించారు.

### కార్యకర్తల రుణం తీర్చుకుంటా పొదెం వీరయ్య

సభను ఉద్దేశించి సన్మాన గ్రహీత, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ పెద్ద ఎత్తున పౌర సన్మానంకు తరలివచ్చి,నా పై అభిమానంతో ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల రుణం తీర్చుకుంటానని అందరినీ కంటికి రెప్పలా కాపాడుతానన్నారు.జిల్లా సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానన్నారు.

### వీరన్న అభినందనీయుడు డాక్టర్ తెల్లం, శాసనసభ్యులు, భద్రాచలం

తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య ప్రస్తుత భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అభినందనలు తెలిపారు. తామిద్దరం సమన్వయంతో పనిచేసి భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని వెల్లడించారు

### పొదెంది కాంగ్రెస్ లో పెద్ద చరిత్ర



### శ్రీరామచంద్రనాయక్, వైరా శాసనసభ్యులు

తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీలో పెద్ద చరిత్ర అని వైరా శాసనసభ్యులు రామచంద్రనాయక్ వెల్లడించారు. విలువలతో కూడిన ప్రయాణం పొదెంకే దక్కిందన్నారు. భద్రాచలం ప్రాంత ప్రజలు ఎంతో అదృష్టవంతులని కాంగ్రెస్ దిగ్గజాలు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ తదితరులు ప్రాంతంలో సంచరించిన విషయాన్ని గుర్తు చేశారు. పొదెం, డాక్టర్ తెల్లంలకు ఇద్దరికీ కూడా, ప్రభుత్వ పెద్దలతో మంచి సంబంధాలు ఉన్నాయని ఈ ప్రాంత అభివృద్ధి సమన్వయంతో చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, టిడిపి నాయకులు, పట్టణ ప్రముఖులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు, గిరిజన,దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ భగయత్ కాలనీ అక్రమ నిర్మాణాల

# షాడో ఎవరు.?

- షాడో అండదండలతో రెచ్చిపోతున్న ఎసిపి, సెక్షన్ ఆఫీసర్
- మామూళ్లు ఇస్తే అక్రమ షెడ్లు, అక్రమ నిర్మాణాలు ఈ అధికారులకు కనిపించవు
- షాడో బంధువులంటూ ఎక్కడపడితే అక్కడ అక్రమ నిర్మాణాలే
- ఏసీపీ వెంకటరమణ, సెక్షన్ ఆఫీసర్ సురేష్ అవినీతిని కట్టడి చేసేది ఎవరు.?

**(ఆర్ కె - ప్రశ్న న్యూస్ బ్యూరో)** ఉప్పల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు తమ సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తు మరోపక్క అక్రమ షెడ్లకు మాత్రం రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేరు పొందిన ఉప్పల్ భగయత్ కాలనీ లో ఆక్రమ షెడ్స్ నిర్మాణానికి ఉప్పల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణ, సెక్షన్ ఆఫీసర్ సురేష్ తమ సహకారాలను పూర్తిగా అందిస్తూ లక్షల్లో వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ నాయకుని అండదండతో ఇక్కడ పెద్ద అక్రమ షెడ్డు నిర్మాణం జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు దానిని కూల్చకుండా ఇతర వాటిని కూల్చడం విడ్డూరంగా మారింది. చర్యలు తీసుకుంటున్నాం, నోటీసులు ఇస్తున్నాం, అంటూ కల్లిబల్లి కబుర్లు చెబుతున్న కాలంక్షేపం చేస్తూ షెడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకు ఇలా ఏదోదో ముచ్చట్లు చెప్పడం సర్వసాధారణంగా మారింది. టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతిపై పూర్తిస్థాయిలో ఏసీబీ విచారణ చేయించాలని స్థానికులు కోరుతున్నారు. ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ పేరుతో భగయత్ కాలనీలో అక్రమ షెడ్ల నిర్మాణాలు చేయవద్దని అక్కడక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమయిందో ఏమో నాలుగు రోజుల తర్వాత వాటిని తొలగించేశారు. అంటే టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతి ఏ స్థాయిలో చేరుకుందో వాళ్ల జూనియర్ కమీషనర్ కు కమిషనర్ కే తెలియాలి.

### ఉప్పల్ భగవత్ వెనుక ఉన్న షాడో ఎవరు.?








ఉప్పల్ భగవత్ కాలనీలో అక్రమ నిర్మాణాలకు ఓ రాజకీయ నాయకుడు షాడో గా వ్యవహరిస్తూ భారీగా అక్రమ నిర్మాణాలకు అక్రమ షెడ్లకు సహకరించడం జరుగుతుందని రాజకీయ వత్తిడి అధికారులపై తీసుకువచ్చి అక్రమ నిర్మాణాలు అక్రమ షెడ్లు జరిగేలా చూసుకోవడం ఆ షాడోకు వెన్నతో విద్యగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెప్పేది నీతి సూత్రాలు చేసేటి అవినీతి పనులు అన్నట్టుగా ఇక్కడ రాజకీయ నాయకుల అధికారుల అవినీతి జరుగుతుంది. ఈ షాడో ఉప్పల్ నియోజకవర్గంలోనే తన బంధువుల పేర్లతో అక్రమ నిర్మాణాలు చేయించడం ఆయనకు ఆనవాయితీగా మారింది. మరి పేరుకు మాత్రం నీతి సూత్రాలు చెప్పే నాయకుడిగా ఉంటాడు చేసేది అవినీతి పనులే.

### ఎమ్మెల్యే మందలించిన మారని పరిస్థితి..

భగయత్ కాలనీ అక్రమ షెడ్ల నిర్మాణాలపై సాక్షాత్ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి టౌన్ ప్లానింగ్ ఏసీపి వెంకటరమణ, సెక్షన్ ఆఫీసర్ సురేష్ ని మందలించిన పరిస్థితి ఏమాత్రం మారలేదు. ఎమ్మెల్యే అంటే ఈ అధికారులకు లెక్కలేదు ఒక భారీ షెడ్ నిర్మాణం జరుగుతుందని పత్రికలో కథనాలు వచ్చిన ఏసీపీ వెంకటరమణ, సెక్షన్ ఆఫీసర్ సురేష్ మాత్రం కల్లిబొల్లి కబుర్లు చెబుతూ నోటీసులు ఇచ్చాము చర్యలు తీసుకుంటాము అంటున్నారు తప్ప ఈ భారీ అక్రమ షెడ్డు నిర్మాణం కూల్చికపోవడం వెనుక షాడో హస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేనా లేకుంటే ఈ అక్రమ షెడ్ లో అధికారులు భారీ స్థాయిలో లంచాలు వసూళ్లు చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఉప్పల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి కి హద్దు అదుపు లేకుండా పోయిందన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి స్పందించి ఉప్పల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సార్ కు సమయపాలన ఉండదు

**ఎప్పుడైనా వస్తారు ఎప్పుడైనా వెళ్తారు మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో అధికారుల సిబ్బంది వింత వైఖరి**
**సర్కిల్లోని సమయపాలన పాటించని అధికారులు సిబ్బంది**
**డిప్యూటీ కమిషనర్ రాజు కే విధులపై చిత్తశుద్ధి ఏది. ఇక అధికారుల, సిబ్బంది పరిస్థితి అంతే**
**మధ్యాహ్నం డ్యూటీ కి వస్తారు అడిగితే ఫీల్డ్ వర్క్ అంటారు తప్పించుకోడానికి ఇదో రాజ మార్గం**



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోతుంది. టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లోనే జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులలో ఏమాత్రం మార్పు రాకపోవడం చూస్తుంటే వాళ్లకు లంచాలంటే ఎంత ప్రేమనో అర్థం అవుతుందని ఉద్యోగం పట్ల పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సత్తిరెడ్డి నగర్ నందు పాత భవనం పై రెండు అంతస్తుల అక్రమ నిర్మాణం జరుగుతుందని స్థానికులు ఫిర్యాదు చేసిన సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇదే కాకుండా సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు చేయించడమే ఆయనకు డ్యూటీ గా అన్నట్లు మారింది పరిస్థితి అని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదే కాకుండా ఇక్కడ విధులు నిర్వహించిన ఎసిపి శ్రీనివాస్ యాదవ్ ఇద్దరు ఏకమై అందిన కాడికి భారీగా దండుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ అధికారుల అవినీతిపై ఏసీబీ అధికారులు దృష్టి సారిస్తే భారీ తిమింగలాలు దొరుకుతాయని సర్కిల్ ప్రజలు తెలుపుతున్నారు.

### టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది ఎప్పుడైనా

### రావచ్చు, పోవచ్చు..



మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో సమయపాలన అంటూ ఏమి లేదు ఇక్కడ సెక్షన్ ఆఫీసర్, సిబ్బంది వాళ్లకు నచ్చిన టైంలో వస్తారు, వెళ్తారు. వాళ్ళు ఏ సమయానికి వస్తే ఆ సమయంలో సంతకం చేసి విధులు నిర్వహిస్తారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దానికి డిప్యూటీ కమిషనర్ రాజు నిర్లక్ష్యమే కారణమని డిప్యూటీ కమిషనర్ నిర్లక్ష్యం వల్ల సర్కిల్ పరిధిలో ఏ ఉద్యోగి సమయపాలన పాటించరని ఎప్పుడైనా వస్తారు ఎప్పుడైనా వెళ్తారు ఏమన్నా అంటే ఫీల్డ్ వర్క్ అంటూ తప్పుడు సమాచారం ఇస్తారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ సమయం దొరకాలంటే అంత ఈజీ కాదు ఆయన వచ్చేది మధ్యాహ్నం అది కూడా ఏ సమయమో ఎవరికి తెలియదు రావడం పరిమిషన్ల ఫైలు చూసుకోవడం పర్యవేక్షణ కోసం తన వద్ద డ్రైవర్గా ఉన్న వ్యక్తిని పంపించి చేపిస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. పరిస్థితి ఇంత అధ్వానంగా మారిన పట్టించుకునే నాధుడు లేడు ఉన్నత అధికారులు అసలే లేరని అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సెక్షన్ ఆఫీసర్ అవినీతిపై సాక్షాత్ గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడిన ఇప్పటివరకు జిహెచ్ఎంసి కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదంటే జిహెచ్ఎంసి మేయర్, డిప్యూటీ మేయర్ కమిషనర్ పాలన ఎంత అద్వాన్నంగా ఉందో అంటూ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పటికైన ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో అధికారులు ఉద్యోగులు సమయపాలన పాటించే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రేవంత్ రెడ్డి మీకు రైతుల

# ఆందోళనలు కనపడతలేవా.?

- కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు కళ్ళకు గంతలు కట్టుకున్నారా
- ఇదేనా రుణమాఫీ మీద మీ చిత్తశుద్ధి..
- మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**హుస్నాబాద్** ఎన్నికల్లో దొంగ హామీలు ఇచ్చి రైతులను మోసగిస్తారా రైతులకు ఏం సమాధానం చెప్తారు మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్తర ప్రగల్భాలు మానుకోవాలి, హుస్నాబాద్ ప్రాంత రైతుల కోసం గౌరవిల్లి రిజర్వాయర్లో నీళ్లు నింపాలి. కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చేరిగిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్. హుస్నాబాద్ రైతుల తో కలిసి ఆందోళన, రుణమాఫీ మీద కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. హుస్నాబాద్ అంబేత్కర్ కూడలి వద్ద రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దొంగ హామీలతో గద్దెనెక్కిందని వొడితల సతీష్ కుమార్ మండిపడ్డారు. రుణమాఫీ అమలు కానీ రైతులకు వెంటనే కటాఫ్ తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కానీ రైతులతో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రాథమిక సహకార సంఘాలతో పాటు అనేక బ్యాంకులలో సగం మందికి కూడా రుణమాఫీ కాలేదని రుణమాఫీ అమలు చేశామని చెప్పుకోవడం ఒక భోగసని సతీష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మిగతా రైతులకు కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రుణమాఫీ మొత్తం చేశామని సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నేతలకు రైతుల ఆందోళనలు కనబడటం లేదా అంటూ ప్రశ్నించారు. మంత్రులు ఎమ్మెల్యేలు కళ్లకు గంతలు కట్టుకున్నారా అంటూ ఆరోపించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను విస్మరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ నిత్యం ఉత్తర ప్రగల్భాలు పలుకుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. పొన్నం ప్రభాకర్ రైతులపై చిత్తశుద్ధి ఉంటే కరువుతో అల్లాడుతున్న రైతులను పంట పొలాలను రక్షించేందుకు వెంటనే గౌరవెల్లి రిజర్వాయర్లో నీళ్లు నింపాలని డిమాండ్ చేశారు మార్నింగ్ వాకులు చేస్తూ నేను ఇది చేస్తా అది చేస్తా అని చెప్పడం తప్ప మంత్రి ఇప్పటివరకు చేసిందేమీ లేదని ఆరోపించారు ఇప్పటివరకు సిద్ధంగా ఉన్న భవనాలను కూడా ప్రారంభించలేని మంత్రి భవిష్యత్తులో ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు. రైతుల పక్షాన బి ఆర్ ఎస్ పెద్ద ఎత్తున పోరాటానికి దిగుతుందని అన్నారు.

## మన ఊరు, మన స్కూలుస్ఫూర్తితో తాడేపల్లిగూడెం జడ్పీ హైస్కూల్ గ్రౌండ్ అభివృద్ధి..

- ఎమ్మెల్యే బొలిశెట్టి. శ్రీనివాస్




తాడేపల్లిగూడెం, ప్రభుత్వ నిధులు, దాతల సహకారంతో సుమారు పది లక్షలతో తేతలి సత్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లే గ్రౌండ్ను వాకింగ్ ట్రాక్ ను అభివృద్ధి చేయనున్నట్లు తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ఆయన జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆరు లక్షల ప్రభుత్వం నిధులతోనూ, మరో నాలుగు లక్షల దాతల సహకారంతో గ్రౌండ్ అభివృద్ధి పనులను చేయనున్నట్లు తెలిపారు. తాను ఇదే స్కూల్లో విద్యను అభ్యసించానని లక్షల మంది విద్యార్థులు ఇదే స్కూల్లో చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. తన వంతుగా 50వేల విరాళాన్ని ప్రకటించారు. మన ఊరు మన స్కూలు పేరుతో దాతలు ముందుకు వచ్చి ఈ అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

# స్థానిక సత్రాలవారితో సమావేశం

**శ్రీశైలం** క్షేత్రంలో కురుస్తున్న భారీవర్షాల కారణంగా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చేపట్టవలసిన తగు ముందు జాగ్రత్తల గురించి బుధవారం రోజు కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు స్థానిక సత్రాలవారితో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో పలువురు స్థానిక సత్రాల నిర్వాహకులు, సత్రాల సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, రెవెన్యూ విభాగం అధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ ప్రతిసత్రంలో కూడా ఎలక్ట్రిక్ వైరింగ్ సరిగ్గా ఉండే విధంగా అన్ని సత్రాల వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సత్రంలోని ప్రతి గది, వంటశాల, భోజనశాల, కామన్ హాలు మొదలైన చోట్ల ఎలక్ట్రిక్ వైరింగ్ ను క్షుణ్ణంగా తనిఖీచేయాలన్నారు. దీనివలన విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు. అన్ని సత్రాలవారికి కూడా శుచిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ముఖ్యంగా వంటగది, భోజనశాలలు శుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. అదేవిధంగా తాగునీరు కలుషితం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.సత్రాలవారు డ్రైనేజి లోకి వ్యర్థాలు వెళ్ళకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైనేజి వ్యవస్థలో వ్యర్థాలు చేరుకోవడం వల్ల మురుగునీటి వ్యవస్థలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

అదేవిధంగా వర్షం కురిసినప్పుడు సత్ర ప్రాంగణాలలో వర్షపు నీరు నిల్వఉండకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు.మొత్తం మీద వర్షాల వల్ల ఇబ్బంది తలెత్తకుండా ఉండే విధంగా చేపట్టవలసిన చర్యల, ముందు జాగ్రత్తల గురించి ఆయా సత్రాల నిర్వాహకులు వారి సిబ్బందికి తగు అవగాహన కల్పించాలన్నారు.



## పరగడుపున నానబెట్టిన కొత్తిమీర విత్తనాల నీరు తాగితే ఆరోగ్యానికి మంచిది



ప్రతిరోజు ఉదయం పరగడుపున నానబెట్టిన కొత్తిమీర విత్తనాల (ధనియాలు) నీరు తాగితే ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కొత్తిమీర విత్తనాల నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. వీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు.. రక్తంలోని చక్కెర స్థాయిని, అలాగే శరీర బరువును తగ్గించడంలో సహాయపడుతాయి. ముఖ్యంగా కిడ్నీల సామర్థ్యాన్ని పెంచి మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ల నుంచి పోరాడే శక్తినిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

## నామినేటెడ్ పదవులకు మళ్లీ బ్రేక్..

**విజయవాడ :** ఏపీలో నామినేటెడ్ పదవుల భర్తీ మరోసారి వాయిదా పడింది. పదవుల భర్తీ కోసం ఆశగా ఎదురు చూస్తున్న కూటమి నేతలకు తాజా పరిణామాలు మింగుడు పడటం లేదు. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి నామినేటెడ్ పదవుల కోసం నేతలు ఆశగా ఎదురు చూస్తున్నారు. వీరిలో మాజీ మంత్రులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మొదలుకుని నియోజక వర్గ స్థాయి నేతలు మండల స్థాయి నేతలు కూడా ఉన్నారు. నామినేటెడ్ పదవుల కోసం వేల సంఖ్యలో దరఖాస్తులు రావడంతో వాటిని వడపోసి ఎంపిక చేసే ప్రక్రియ ఇప్పటికి కొలిక్కి రాలేదు.నామినేటెడ్ పదవుల భర్తీని మొదట అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఆగస్ట్ 15లోగా పూర్తిగా చేయాలని భావించారు. ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజుల తర్వాత జులైలోనే ముఖ్యమైన పదవుల్ని భర్తీ చేస్తారని భావించినా అందులో జాప్యం జరుగుతూ వచ్చింది. మరోవైపు టీడీపీ-జనసేన-బీజేపీల మధ్య పదవులు పంపకంపై ఇంకా స్పష్టత రాలేదని తెలుస్తోంది.నామినేటెడ్ పదవుల భర్తీలో టీడీపీకి మొదటి ప్రాధాన్యం, జనసేన, బీజేపీలకు తర్వాత ప్రాధాన్యత ఇవ్వాలని టీడీపీ పెద్దలు భావించారు. కూటమి ఏర్పాటుతో పలువురు టీడీపీ సీనియర్లు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోయారు. జనసేన 21 స్థానాల్లో పోటీ చేసి గెలిచింది. బీజేపీకి కేటాయించిన సీట్లలో కూడా మెజార్టీ స్థానాలను దక్కించుకుంది. ఎన్నికల్లో ఫలితాలు రికార్డు స్థాయిలో రావడం కూడా ఒత్తిడి పెరగడానికి కారణం అయ్యింది. మూడు పార్టీలకు పోటీ చేసిన వాటిలో మెజార్టీ స్థానాల్లో గెలుపొందడంతో నామినేటెడ్ పదవులపై అంచనాలు కూడా పెరిగాయి.మరోవైపు నామినేటెడ్ పదవుల పంపకం నేడో రేపో జరుగుతుందని పుకార్లు షికార్లు చేస్తున్నా ఆ దిశగా ప్రయత్నాలు మాత్రం జరగడం లేదు. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో టీడీపీ-జనసేనలు సానుకూలంగానే ఉన్నా బీజేపీ మాత్రం తమకు ఎక్కువ ప్రాధాన్యత కావాలని పట్టుబడుతోంది. సీట్ల సర్దుబాటు సమయంలో ఇచ్చిన వాటితో సరిపెట్టుకున్నా నామినేటెడ్ పదవుల విషయంలో మాత్రం వెనక్కి తగ్గకూడదని ఆ పార్టీ యోచిస్తోంది. క్షేత్ర స్థాయిలో క్యాడర్‌ను బలోపేతం చేయడానికి పార్టీ నేతలకు పదవులు కీలకమని ఆ పార్టీ యోచిస్తోంది.మొత్తం అందుబాటులో ఉన్న పదవుల్లో తొలుత 30 నుంచి 50శాతం పదవుల్ని భర్తీ చేయాలని ఆ తర్వాత మిగిలిన భర్తీ చేయాలని భావించారు. మొదట భర్తీ చేసే వాటిలో 50శాతం పదవుల్ని టీడీపీకి 30శాతం జనసేనకు మిగిలినవి బీజేపీకి ఇవ్వాలని ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. అయితే ఈ ప్రతిపాదనకు బీజేపీ సుముఖంగా లేనట్టు తెలుస్తోంది. మరిన్ని పదవుల కోసం ఆ పార్టీ పట్టుబట్టడంతోనే నామినేటెడ్ పదవుల భర్తీ వాయిదా పడినట్టు తెలుస్తోంది.మరోవైపు నామినేటెడ్ పదవుల కోసం టీడీపీ కార్యాలయానికి భారీగా దరఖాస్తులు చేరుకున్నాయి. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పదవుల కోసం నేతలు విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఐదేళ్లు పార్టీలో తాము చాలా కష్టపడ్డామని.. ఆర్థికంగా నష్టపోయామని, తమపై కేసులు కూడా ఉన్నాయని దరఖాస్తుల్లో చెబుతున్నారు.తమ వివరాలతో పాటు ఎమ్మెల్యేలు, మంత్రులు, సీనియర్ నేతల సిఫార్సుల లేఖలను కూడా వీటికి జత చేస్తున్నారు. నామినేటెడ్ పదవులు కేటాయించాలని ఇప్పటి వరకు సుమారు 23 వేల దరఖాస్తులు పార్టీ కార్యాలయానికి వచ్చాయి. భారీగా దరఖాస్తులు రావడంతో వీటిని వడపోసే కార్యక్రమాన్ని పార్టీ చేపట్టింది. అందరికీ ఎలా సర్దుబాటు చేయాలనే అంశంపై తీవ్ర కసరత్తు చేస్తోంది.రాష్ట్ర స్థాయిలో సుమారు 103 కార్పొరేషన్లు ఉన్నాయి. ఒక్కొక్క దానిలో ఛైర్మన్‌తోపాటు 11 మందికి డైరెక్టర్లుగా నామినేట్ చేసుకునే అవకాశం ఉంది. తద్వారా 1,130 మంది వరకు నామినేట్ చేసుకునే అవకాశం ఉంది. ఇవి కాకుండా మరో 300 పదవులు ఉండే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.జిల్లాల్లో గ్రంథాలయ సంస్థలు, మండల స్థాయిలో మార్కెట్ యార్డు కమిటీ పదవులు కూడా ఉన్నాయి. మొత్తం సుమారు 2,500 మందికి నామినేటెడ్ పదవులు దక్కే అవకాశం ఉంటుందని నేతలు చెబుతున్నారు.తాజాగా మూడు పార్టీల మధ్య పదవుల పంపకంపై ఏకాభిప్రాయం రాకపోవడంతో నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకున్న వారికి ఉస్సూరుమంటున్నారు.

## చంద్రగిరిలో పెండింగ్ పనులకు టీటీడీ నిధులు

**తిరుపతి :** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అతి పెద్ద నియోజకవర్గం చంద్రగిరి. ఇక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత గ్రామం ఉంది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలను ఆసక్తిగా చూసేలా చేసింది ఈ నియోజకవర్గం. అలాంటి నియోజకవర్గంలో రహదారులకు, వంతెనలకు మోక్షం కలిగింది. 2021లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భారీగా వర్షాలు పడ్డాయి. వర్షాల కారణంగా స్వర్ణముఖినది ఉగ్రరూపం దాల్చి పంటలు, ఇళ్లు, రోడ్లు, రహదారుల, వంతెనలు పూర్తిగా ధ్వంసం చేసింది. నాటి వైసీపీ ప్రభుత్వం వాటి నిర్మాణానికి తాత్కాలిక మరమ్మతులు చేసిందే తప్ప శాశ్వత పరిష్కారం చూపలేదు. దీంతో గత మూడు సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న రహదారులు, వంతెనలపై ప్రజలు అవస్థలు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు.చంద్రగిరి నియోజకవర్గంలో గతంలో 10 సంవత్సరాల కాలం మాజీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేగా పని చేసిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన కుమారుడు ఎంపీపీ, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పరిపాలన సాగించారు. వారి పరిపాలన కాలంలోనే రహదారుల, వంతెనలు, చెరువులు దెబ్బతిన్నాయి. రాయల చెరువుకు గండి పడితే సుమారు 50 గ్రామాలకు వరద ముప్పు ఏర్పడింది. గండి పూడ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేసేవరకు అక్కడే బస చేశారు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. ఆ పనులుతప్ప నియోజకవర్గంలో ఎలాంటి మరమ్మతులు చేయలేదు. నియోజకవర్గంలో పాడైన రోడ్లు, వంతెనల కోసం రూ.100 కోట్లు మంజూరైందన్నారు. దానిని అమలు చేసే లోపు ఎన్నికల కోడ్ వచ్చిందని తెలిపారు. టెండర్ల స్థాయిలోనే ఆ పనులు నిలిచిపోయాయని తెలిపారు. కొత్తగా ప్రభుత్వం రాకతో ఇప్పుడు ఆ నిధులు ఏమయ్యాయో తెలియదంటున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి ప్రమాణ స్వీకారం అనంతరం తొలిసారి ఎమ్మెల్యే హోదాలో అసెంబ్లీకి హాజరైన నాని ముఖ్యమంత్రికి నియోజకవర్గంలోని రహదారుల మరమ్మత్తులు, వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు. దానిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. అయితే గత ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.100 కోట్లు ఏమయ్యాయి అనేది మాత్రం చెప్పడం లేదు. చంద్రగిరి నియోజకవర్గంలో వర్షాల కారణంగా చాలా వరకు వంతెనలు, రోడ్లు దెబ్బతిన్నాయి. ప్రధానంగా చిగురువాడ, తనపల్లి, తిరుచానూరు ఇలా స్వర్ణముఖి నది ప్రవాహం ఉన్న ప్రాంతాల్లో తీవ్రంగా నష్టం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని ఇచ్చిన వినతి మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు టీటీడీకి లేఖ రాశారు. చంద్రగిరి నియోజకవర్గంలో రహదారులు, వంతెనలు నిర్మాణానికి టీటీడీ నిధులు విడుదల చేయాలనేది ఆ లేఖలోని సారాంశం. తిరుమలకు వచ్చే యాత్రికులు తిరిగే తిరుపతి లాంటి ప్రాంతాలో పారిశుధ్యం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు టీటీడీ నుంచి కొంత నిధులు ఇవ్వాలని తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ వినతి మేరకు టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది. దీనిపై కొందరు, కొన్ని పార్టీలు మినహా తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ నిర్ణయాన్ని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెనక్కి తీసుకున్నారు. అయితే అప్పుడు టీటీడీ నిధులు తిరుపతికి వద్దని పోరాటాలు చేసిన కూటమి నాయకులు నేడు చంద్రగిరిలో రహదారులు, వంతెనల నిర్మాణానికి టీటీడీ నిధులు ఎలా మంజూరు చేస్తారని వైసీపీ ప్రశ్నిస్తోంది. దానిని ఎలా సమర్థిస్తారాని నిలదీస్తున్నారు.

## అక్టోబరు 15న సిరిమానుఉత్సవం

**విజయనగరం :** ఉత్తరాంధ్ర పెద్ద పండుగగా చెప్పుకునే విజయనగరం పైడితల్లి అమ్మవారి సిరిమాను పండుగకు ముహూర్తం ఖరారు చేశారు ఆలయ అర్చకులు. పైడితల్లి అమ్మవారి సిరిమాను జాతరంటే ఉత్తరాంధ్రవాసులకు ఒక సంబరం. జీవితంలో ఒక్కసారయినా ఆ జాతరను చూసి తరించాలని అందరూ పరితపిస్తుంటారు. అంతటి ప్రాముఖ్యత ఉన్న పైడితల్లి అమ్మవారి జాతర కోసం ఇప్పటికే అధికారులు పనులు ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పండుగగా జరిపే ఈ పండుగకు విజయనగరంతో పాటు విశాఖపట్నం, శ్రీకాకుళం, తెలంగాణ, ఒడిస్సా, ఛత్తీస్?ఘడ్ రాష్ట్రాల నుండి కూడా లక్షలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోతారు. నలభై రోజుల పాటు సాగే ఈ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుందిపైడితల్లి పండగ వచ్చిందంటే అందరూ ఆనందోత్సవాల్లో మునిగిపోతారు. అంతటి ప్రాముఖ్యత ఉన్న అమ్మవారి పండగకు ముహూర్తం ఖరారు చేశారు అధికారులు. సెప్టెంబర్ 20 భాద్రపద బహుళ తదియ రోజున మండల దీక్షతో ప్రారంభమవనున్న ఈ పండుగ అదే రోజు ఉదయం 11 గంటలకు అమ్మవారికి పండుగ రాట వేసి ఉత్సవాలు ప్రారంభిస్తారు. అక్టోబర్ 14 న అమ్మవారి తొల్లేళ్ల ఉత్సవం జరుగనుండగా, ప్రధాన ఘట్టమైన సిరిమాను ఉత్సవం అక్టోబర్ 15న జరగనుంది. అక్టోబర్ 22వ తేదీ మంగళవారం పెద్దచెరువులో అమ్మవారి తెప్పోత్సవం, 27 సాయంత్రం కలశ జ్యోతుల ఊరేగింపు జరుపుతారు. అక్టోబర్ 29న మంగళవారం చదురుగుడి వద్ద ఉయ్యాల కంబాల మహోత్సవం, 30న బుధవారం వనం గుడి ఆవరణలో చండీహోమం, పూర్ణాహుతి, దీక్షా విరమణ ఉదయం ఎనిమిది గంటల నుండి సాగుతాయి.సిరిమానోత్సవంలో భాగంగా అమ్మవారికి సంప్రదాయబద్దంగా పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు అధికారులు. ఈ పండుగలో ప్రధాన ఘట్టమైన అమ్మవారి సిరిమానును ఆలయ ప్రధాన పూజారి బంటుపల్లి వెంకట్రావు ఎనిమిదవ సారి సిరిమానును అధిరోహించి భక్తులకు అమ్మవారి ప్రతిరూపంగా దర్శనం ఇవ్వనున్నారు. అమ్మవారి సిరిమాను జాతర ఆలయ సంస్కృతి, సంప్రదాయాలతో సాగనుంది. గజపతిరాజుల ఆడపడుచు అయిన పైడితల్లి అమ్మవారి పండుగకు గజపతిరాజుల వారసులు, ఆలయ ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు పర్యవేక్షణలో సాగనుంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజులు పండుగకు కావలసిన అన్నిరకాల ఏర్పాట్లు కోసం ముమ్మర కసరత్తు చేస్తున్నారు.

# ప్రభుత్వాలు మారినా మారని బ్రాండ్లు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి చంద్రబాబు వచ్చినా మద్యం దుకాణాల్లో విక్రయించే బ్రాండ్లలో మాత్రం మార్పు రాలేదు. బాబు వస్తే అన్ని మారిపోతాయి. నాణ్యమైన మద్యం అందుబాటులోకి వస్తుంది, ధరలు దిగొస్తాయని ఆశించిన మద్యం ప్రియులకు భంగపాటు తప్పలేదు. ప్రభుత్వాలు మారి మూడు నెలలు గడుస్తున్నా టీడీపీ మిత్ర పక్షాలు విమర్శలు గుప్పించిన జే బ్రాండ్లే ఇంకా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విక్రయిస్తున్నారు.మద్యం దుకాణాల్లో విక్రయించే బ్రాండ్లను రోజువారీ అమ్మకాల ప్రాతిపదికన ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్ డిస్టిలరీల నుంచి కొనుగోలు చేస్తుంది. ప్రభుత్వం మారిన తర్వాత కూడా పాత బ్రాండ్లనే విక్రయించడంలో మతలబు ఏమిటో ఎవరికి అంతు చిక్కడం లేదు. మరోవైపు ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి అచూకీ కోసం ప్రయత్నిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది.మద్యం కొనుగోళ్లు, అమ్మకాలలో వినియోగదారుడికి, తయారీదారులకు మధ్య ప్రభుత్వమే మధ్యవర్తిగా ఉన్నపుడు ఇంకా నాసిరకం మద్యం, ఊరు పేరు లేని బ్రాండ్లనే మూడ్నెల్లుగా ఎందుకు విక్రయిస్తున్నారనే దానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ధరలను తగ్గించే అంశం కొత్త మద్యం పాలసీలో తీసుకోవాల్సి ఉన్నా, బ్రాండ్ల లభ్యత అంశం మాత్రం బేవరేజీస్ కార్పొరేషన్ చేతుల్లోనే ఉంటుంది. మద్యం దుకాణాల్లో విక్రయించాల్సిన బ్రాండ్లను నిర్ణయించే బేవరేజీస్ కార్పొరేషన్ కొన్ని బ్రాండ్లనే ఇప్పటికీ అందుబాటులో ఉంచుతోంది. ఎన్నికలకు ముందు వరకు ఏ బ్రాండ్లనైతే జే బ్రాండ్లుగా తిట్టిపోశారో అవే బ్రాండ్లను ఇప్పటికీ విక్రయిస్తున్నారు. ఇదంతా కొందరి కనుసన్నల్లో వ్యూహాత్మకంగా జరుగుతోందనే అనుమానాలు ఉన్నాయి.ఏపీలో కొత్త ఎక్సైజ్ పాలసీ అక్టోబర్ నుంచి అమల్లోకి రానుంది. మద్యం పాలసీలో ప్రైవేట్ మద్యం దుకాణాలను ప్రారంభించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహించింది. ఇది కొంత మేరకు సత్ఫలితాలను ఇచ్చింది. ఇప్పుడు ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పోయినా ఫర్లేదు మద్యం అమ్మకాలు ప్రైవేట్‌కు ఇచ్చేయాలని ఎన్డీఏ కూటమి భావిస్తోంది.ఇందులో భాగంగానే పాత బ్రాండ్లనే ఇంకా దుకాణాల్లో విక్రయిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయి. మద్యం విక్రయాల్లో వేల కోట్ల రుపాయల లాభాలు కళ్ల ముందుకు కనిపిస్తుండటంతో వాటిని దక్కించుకునేందుకు రాజకీయ పలుకుబడి ఉన్న లిక్కర్ సిండికేట్లు పావులు కదుపుతున్నాయి.ప్రైవేట్ మద్యం దుకాణాలను అనుమతిస్తే ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడే ప్రమాదం ఉంది. అయితే ప్రభుత్వ పెద్దల నిర్ణయానికి ఎదురు చెప్పే సాహసం ఐఏఎస్ అధికారులు చేయకపోవచ్చు. ప్రైవేట్ దుకాణాలను అనుమతిస్తే డిస్టిలరీ నుంచి నేరుగా దుకాణాలకు నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం కూడా సరఫరా చేసే ప్రమాదం ఉంటుంది.బేవరేజీస్ కార్పొరేషన్ నుంచి సరఫరా చేసే మద్యం స్థానంలో నేరుగా డిస్టిలరీ నుంచి కొనుగోలు చేసే మద్యాన్ని విక్రయించి లిక్కర్ సిండికేట్లు లాభ పడిన ఉదంతాలు గతంలో కొకొల్లలుగా ఉన్నాయి. ఇక మద్యం దుకాణాలను నేరుగా డిస్టిలరీలే దక్కించుకునే అవకాశం కూడా ఉంటుంది. బినామీ పేర్లతో మద్యం వ్యాపారంలోకి నేరుగా డిస్టిలరీలు ప్రవేశించడం ద్వారా లాభాలను దక్కించుకోడానికి ప్రయత్నిస్తారనే అనుమానాలు ఉన్నాయి. ప్రైవేట్‌కు మద్యం వ్యాపారాన్ని అప్పగించడం ఎంత మేరకు ప్రభుత్వానికి లాభమనే ఆలోచన లేకుండా ఎక్సైజ్ మంత్రి నుంచి అధికారుల వరకు ప్రైవేట్ రాగం ఆలపించడం వెనుక ముందస్తు ప్రణాళిక ఉందనే అనుమానాలు ఉన్నాయి.ఏపీలో గత ఐదేళ్లుగా రకరకాల బ్రాండ్లను ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విక్రయించినా జనం మరో దారి లేక వాటినే కొనుగోలు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు రెట్లు ధరలు పెంచిన ప్రభుత్వం మద్యం తయారీదారుల్ని తన దారిలోకి తెచ్చుకోడానికి రకరకాల అస్త్రాలు ప్రయోగించింది. ఈ క్రమంలో మద్యం మీద కళ్లు చెదిరే ఆదాయం కూడా ప్రభుత్వానికి వచ్చింది. మద్యం డిస్టిలరీలు, అమ్మకాలు, నగదు చెల్లింపులు మాత్రమే చేసినా ప్రభుత్వానికి ఏటా రూ.36వేల కోట్ల ఆదాయం వచ్చింది.2018-19 నాటికి ఈ ఆదాయం రూ.18వేల కోట్లు మాత్రమే ఉండేది. కేవలం ధరల ఆధారంగానే మద్యం అమ్మకాలు జరిగినా జనం జేబులు ఖాళీ చేసుకుంటూ నాసిరకం మద్యాన్ని విధిలేని పరిస్థితుల్లో కొనుగోలు చేసేవారు. 2019 నాటికి రూ.100లోపు ధర ఉన్న ఐఎంఎఫ్ఎల్ మద్యం ధర దాదాపు రెట్టింపు అయ్యింది. పాపులర్ బ్రాండ్లు మొత్తం కనుమరుగై పోయాయి.ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం మద్యం ధరల్ని గాడిన పెడుతుందని భావిస్తే మళ్లీ ప్రైవేట్ దుకాణాలను తెచ్చేందుకు ఉత్సాహం చూపడం పలు అనుమానాలకు తావిస్తోంది. మద్యం ధరల్ని గణనీయంగా తగ్గిస్తామనే ప్రకటన ప్రజలకు ఊరటనిచ్చినా ప్రైవేట్ దుకాణాలతో లాభం ఎవరికనే సందేహాలు లేకపోలేదు.మద్యం తయారీ మొదలు విక్రయాల వరకు ప్రతి పైసాకు నాలుగైదు రెట్లు లాభాలు ఉండటాయి. దీంతో కొత్త మద్యం పాలసీపై లిక్కర్ సిండికేట్లు కన్నేశాయి. ఐదేళ్లుగా మద్యం విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయం చాలా వరకు ప్రభుత్వ ఖజానాకు చేరింది. ప్రభుత్వం విక్రయించిన మద్యం నాణ్యత, ధరలపై ఎన్ని విమర్శలు ఉన్నా మద్యం ద్వారా లభించిన ఆదాయం మాత్రం గణనీయంగా పెరిగింది.ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త లిక్కర్ పాలసీ ప్రవేశ పెడుతుందనే వార్తల నేపథ్యంలో లిక్కర్ సిండికేట్లు జోరుగా ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఇప్పటికే ప్రైవేట్ దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వ పెద్దల్ని ఒప్పించడంలో అవి సక్సెస్ అయ్యాయి. వీలైనన్ని మద్యం దుకాణాలను దక్కించుకోడానికి సిండికేట్లు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఐదేళ్లుగా ప్రభుత్వమే నేరుగా మద్యాన్ని విక్రయించడంతో ఆదాయాన్ని కోల్పోయిన వ్యాపారులు, రాజకీయ నాయకులు, డిస్టిలరీలు కుమ్మక్కై కొత్త పాలసీని ప్రభావితం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు.ఏపీలో మద్యం విక్రయాలను మించిన ఆదాయ మార్గం ప్రభుత్వానికి మరొకటి లేదు. ఏటా రూ.36వేల కోట్ల రుపాయల ఆదాయం ఖజానాకు లభిస్తోంది. ఇందులో నాలుగో వంతు ఉత్పాదక వ్యయంగా పోయినా దాదాపు రూ.27వేల కోట్ల రుపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయంగా లభించేది. 2019కు ముందు మద్యం ద్వారా ప్రభుత్వానికి సమకూరిన ఆదాయంలో మద్యం దుకాణాలు కూడా భారీగానే లాభపడ్డాయి.

## ప్రభుత్వాలు మారినా మారని బ్రాండ్లు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి చంద్రబాబు వచ్చినా మద్యం దుకాణాల్లో విక్రయించే బ్రాండ్లలో మాత్రం మార్పు రాలేదు. బాబు వస్తే అన్ని మారిపోతాయి. నాణ్యమైన మద్యం అందుబాటులోకి వస్తుంది, ధరలు దిగొస్తాయని ఆశించిన మద్యం ప్రియులకు భంగపాటు తప్పలేదు. ప్రభుత్వాలు మారి మూడు నెలలు గడుస్తున్నా టీడీపీ మిత్ర పక్షాలు విమర్శలు గుప్పించిన జే బ్రాండ్లే ఇంకా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విక్రయిస్తున్నారు.మద్యం దుకాణాల్లో విక్రయించే బ్రాండ్లను రోజువారీ అమ్మకాల ప్రాతిపదికన ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్ డిస్టిలరీల నుంచి కొనుగోలు చేస్తుంది. ప్రభుత్వం మారిన తర్వాత కూడా పాత బ్రాండ్లనే విక్రయించడంలో మతలబు ఏమిటో ఎవరికి అంతు చిక్కడం లేదు. మరోవైపు ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి అచూకీ కోసం ప్రయత్నిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది.మద్యం కొనుగోళ్లు, అమ్మకాలలో వినియోగదారుడికి, తయారీదారులకు మధ్య ప్రభుత్వమే మధ్యవర్తిగా ఉన్నపుడు ఇంకా నాసిరకం మద్యం, ఊరు పేరు లేని బ్రాండ్లనే మూడ్నెల్లుగా ఎందుకు విక్రయిస్తున్నారనే దానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ధరలను తగ్గించే అంశం కొత్త మద్యం పాలసీలో తీసుకోవాల్సి ఉన్నా, బ్రాండ్ల లభ్యత అంశం మాత్రం బేవరేజీస్ కార్పొరేషన్ చేతుల్లోనే ఉంటుంది. మద్యం దుకాణాల్లో విక్రయించాల్సిన బ్రాండ్లను నిర్ణయించే బేవరేజీస్ కార్పొరేషన్ కొన్ని బ్రాండ్లనే ఇప్పటికీ అందుబాటులో ఉంచుతోంది. ఎన్నికలకు ముందు వరకు ఏ బ్రాండ్లనైతే జే బ్రాండ్లుగా తిట్టిపోశారో అవే బ్రాండ్లను ఇప్పటికీ విక్రయిస్తున్నారు. ఇదంతా కొందరి కనుసన్నల్లో వ్యూహాత్మకంగా జరుగుతోందనే అనుమానాలు ఉన్నాయి.ఏపీలో కొత్త ఎక్సైజ్ పాలసీ అక్టోబర్ నుంచి అమల్లోకి రానుంది. మద్యం పాలసీలో ప్రైవేట్ మద్యం దుకాణాలను ప్రారంభించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహించింది. ఇది కొంత మేరకు సత్ఫలితాలను ఇచ్చింది. ఇప్పుడు ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పోయినా ఫర్లేదు మద్యం అమ్మకాలు ప్రైవేట్‌కు ఇచ్చేయాలని ఎన్డీఏ కూటమి భావిస్తోంది.ఇందులో భాగంగానే పాత బ్రాండ్లనే ఇంకా దుకాణాల్లో విక్రయిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయి. మద్యం విక్రయాల్లో వేల కోట్ల రుపాయల లాభాలు కళ్ల ముందుకు కనిపిస్తుండటంతో వాటిని దక్కించుకునేందుకు రాజకీయ పలుకుబడి ఉన్న లిక్కర్ సిండికేట్లు పావులు కదుపుతున్నాయి.ప్రైవేట్ మద్యం దుకాణాలను అనుమతిస్తే ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడే ప్రమాదం ఉంది. అయితే ప్రభుత్వ పెద్దల నిర్ణయానికి ఎదురు చెప్పే సాహసం ఐఏఎస్ అధికారులు చేయకపోవచ్చు. ప్రైవేట్ దుకాణాలను అనుమతిస్తే డిస్టిలరీ నుంచి నేరుగా దుకాణాలకు నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం కూడా సరఫరా చేసే ప్రమాదం ఉంటుంది.బేవరేజీస్ కార్పొరేషన్ నుంచి సరఫరా చేసే మద్యం స్థానంలో నేరుగా డిస్టిలరీ నుంచి కొనుగోలు చేసే మద్యాన్ని విక్రయించి లిక్కర్ సిండికేట్లు లాభ పడిన ఉదంతాలు గతంలో కొకొల్లలుగా ఉన్నాయి.

ఇక మద్యం దుకాణాలను నేరుగా డిస్టిలరీలే దక్కించుకునే అవకాశం కూడా ఉంటుంది. బినామీ పేర్లతో మద్యం వ్యాపారంలోకి నేరుగా డిస్టిలరీలు ప్రవేశించడం ద్వారా లాభాలను దక్కించుకోడానికి ప్రయత్నిస్తారనే అనుమానాలు ఉన్నాయి. ప్రైవేట్‌కు మద్యం వ్యాపారాన్ని అప్పగించడం ఎంత మేరకు ప్రభుత్వానికి లాభమనే ఆలోచన లేకుండా ఎక్సైజ్ మంత్రి నుంచి అధికారుల వరకు ప్రైవేట్ రాగం ఆలపించడం వెనుక ముందస్తు ప్రణాళిక ఉందనే అనుమానాలు ఉన్నాయి.ఏపీలో గత ఐదేళ్లుగా రకరకాల బ్రాండ్లను ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విక్రయించినా జనం మరో దారి లేక వాటినే కొనుగోలు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు రెట్లు ధరలు పెంచిన ప్రభుత్వం మద్యం తయారీదారుల్ని తన దారిలోకి తెచ్చుకోడానికి రకరకాల అస్త్రాలు ప్రయోగించింది. ఈ క్రమంలో మద్యం మీద కళ్లు చెదిరే ఆదాయం కూడా ప్రభుత్వానికి వచ్చింది. మద్యం డిస్టిలరీలు, అమ్మకాలు, నగదు చెల్లింపులు మాత్రమే చేసినా ప్రభుత్వానికి ఏటా రూ.36వేల కోట్ల ఆదాయం వచ్చింది.2018-19 నాటికి ఈ ఆదాయం రూ.18వేల కోట్లు మాత్రమే ఉండేది. కేవలం ధరల ఆధారంగానే మద్యం అమ్మకాలు జరిగినా జనం జేబులు ఖాళీ చేసుకుంటూ నాసిరకం మద్యాన్ని విధిలేని పరిస్థితుల్లో కొనుగోలు చేసేవారు. 2019 నాటికి రూ.100లోపు ధర ఉన్న ఐఎంఎఫ్ఎల్ మద్యం ధర దాదాపు రెట్టింపు అయ్యింది. పాపులర్ బ్రాండ్లు మొత్తం కనుమరుగై పోయాయి.ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం మద్యం ధరల్ని గాడిన పెడుతుందని భావిస్తే మళ్లీ ప్రైవేట్ దుకాణాలను తెచ్చేందుకు ఉత్సాహం చూపడం పలు అనుమానాలకు తావిస్తోంది.

మద్యం ధరల్ని గణనీయంగా తగ్గిస్తామనే ప్రకటన ప్రజలకు ఊరటనిచ్చినా ప్రైవేట్ దుకాణాలతో లాభం ఎవరికనే సందేహాలు లేకపోలేదు.మద్యం తయారీ మొదలు విక్రయాల వరకు ప్రతి పైసాకు నాలుగైదు రెట్లు లాభాలు ఉండటాయి. దీంతో కొత్త మద్యం పాలసీపై లిక్కర్ సిండికేట్లు కన్నేశాయి. ఐదేళ్లుగా మద్యం విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయం చాలా వరకు ప్రభుత్వ ఖజానాకు చేరింది. ప్రభుత్వం విక్రయించిన మద్యం నాణ్యత, ధరలపై ఎన్ని విమర్శలు ఉన్నా మద్యం ద్వారా లభించిన ఆదాయం మాత్రం గణనీయంగా పెరిగింది.ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త లిక్కర్ పాలసీ ప్రవేశ పెడుతుందనే వార్తల నేపథ్యంలో లిక్కర్ సిండికేట్లు జోరుగా ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఇప్పటికే ప్రైవేట్ దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వ పెద్దల్ని ఒప్పించడంలో అవి సక్సెస్ అయ్యాయి. వీలైనన్ని మద్యం దుకాణాలను దక్కించుకోడానికి సిండికేట్లు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఐదేళ్లుగా ప్రభుత్వమే నేరుగా మద్యాన్ని విక్రయించడంతో ఆదాయాన్ని కోల్పోయిన వ్యాపారులు, రాజకీయ నాయకులు, డిస్టిలరీలు కుమ్మక్కై కొత్త పాలసీని ప్రభావితం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు.ఏపీలో మద్యం విక్రయాలను మించిన ఆదాయ మార్గం ప్రభుత్వానికి మరొకటి లేదు. ఏటా రూ.36వేల కోట్ల రుపాయల ఆదాయం ఖజానాకు లభిస్తోంది. ఇందులో నాలుగో వంతు ఉత్పాదక వ్యయంగా పోయినా దాదాపు రూ.27వేల కోట్ల రుపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయంగా లభించేది. 2019కు ముందు మద్యం ద్వారా ప్రభుత్వానికి సమకూరిన ఆదాయంలో మద్యం దుకాణాలు కూడా భారీగానే లాభపడ్డాయి.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, ప్రముఖ సినీ నటి ధివిలు శ్రీవారి సుప్రభాత సేవలో వేర్వేరుగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# సజ్జల షిఫ్ట్...

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అంతా తానే అయి వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి ఇప్పుడు బెజవాడను వదిలి హైదరాబాద్ కు చేరుకున్నారట. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీ ప్రధాన కార్యదర్శిగా, ప్రభుత్వ సలహాదారుగా ఆయన వ్యవహరిస్తూ జగన్ తర్వాత రెండో స్థానంలో నిలిచారంటారు. జిల్లాల్లో ఏ బదిలీ జరగాలన్నా, నియోజకవర్గాల్లో కీలక నిర్ణయం అమలు కావాలన్నా సజ్జల రామకృష్ణారెడ్డి అనుమతి అవసరం. నాటి ముఖ్యమంత్రి జగన్ సజ్జలకు ఫుల్లు పవర్ ఇవ్వడంతో ఆయన ఇక ఐదేళ్ల పాటు వెనుదిరిగి చూడలేదు. ఇటు పార్టీ వ్యవహారాలు మాత్రమే కాకుండా ప్రభుత్వ కార్యక్రమాలను కూడా చక్కబెట్టేవారు కానీ వైసీపీ ఓటమి పాలయిన తర్వాత నాయకులు అందరూ సజ్జల రామకృష్ణారెడ్డి వైపు వేలెత్తి చూపారు. ఓటమి తర్వాత జగన్ కూడా సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం లేకుండా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో జరుగుతున్న వివిధ సమావేశాలకు, నేతలతో భేటీకి కూడా సజ్జల దూరంగా ఉంటూ వస్తున్నారు. ఆయన కుమారుడు సజ్జల భార్గవ్ రెడ్డిని వైసీపీ సోషల్ మీడియా వింగ్ నుంచి తప్పించినట్లు వార్తలు బయటకు వచ్చాయి. దీంతో పాటు నేతల మధ్య సమన్వయం కుదరాలంటే నేరుగా తానే కలసి వారితో చర్చించడం మంచిదన్న అభిప్రాయానికి వచ్చిన జగన్ సజ్జల రామకృష్ణారెడ్డిని దూరం పెట్టారంటున్నారు అందుకే ఆయన బెజవాడ నుంచి బయలుదేరి హైదరాబాద్ కు చేరుకున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. దీంతో పాటు సజ్జల రామకృష్ణారెడ్డిపై కూటమి ప్రభుత్వం గుర్రుగా ఉంది. ఐదేళ్ల పాటు హోం శాఖను తన చేతిలో ఉంచుకుని టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించారన్న ఆరోపణలు అప్పుడే టీడీపీ నేతలు చేశారు. దీంతో సజ్జల కూటమి ప్రభుత్వానికి ఖచ్చితంగా టార్గెట్ అవుతారని భావించి సజ్జల రామకృష్ణారెడ్డిని కొంత కాలం పార్టీకి దూరంగా ఉండాలని చెప్పినట్లు తెలిసింది. అందుకే ఆయన ఎక్కువ సమయం విజయవాడలో కాకుండా హైదరాబాద్ లోనే గడుపుతున్నారని తెలిసింది. తన కుటుంబాన్ని కూడా హైదరాబాద్ కు షిఫ్ట్ చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే జగన్ తాడేపల్లికి వచ్చినప్పుడు మాత్రం ఆయన వచ్చి వెళుతున్నారని పార్టీ నేతలు చెబుతున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డిపై త్వరలో కేసులు నమోదయ్యే అవకాశముందని భావించి ఆయన కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిసింది. నాడు అధికారంలో ఉన్నప్పుడు జగన్ ఆదేశాల మేరకు సజ్జల రామకృష్ణారెడ్డి పనిచేసినప్పటికీ, జగన్ ఇచ్చిన సూచనలను అమలు చేసినప్పటికీ కూటమి ప్రభుత్వంతో పాటు సొంత పార్టీలోనూ ఆయనపై వ్యతిరేకత తీవ్రంగా ఉంది. ఇటు కార్యకర్తల్లోనూ కొంత ఆయనపై అసహనం వెల్లువెత్తుతున్న నేపథ్యంలో కొద్ది రోజుల పాటు దూరంగా ఉండాలని సజ్జల రామకృష్ణారెడ్డి నిర్ణయించుకున్నారని పార్టీ నేతలే చెబుతున్నారు. దీంతో పాటు జగన్ కూడా ఎక్కువగా బెంగళూరులో ఉంటుండటం, పార్టీ కార్యక్రమాలు పెద్దగా లేకపోవడంతో తనకు పనిలేదని భావించిన సజ్జల రామకృష్ణారెడ్డి హైదరాబాద్ కు పయనమయ్యారని అంటున్నారు.

# వేరే లెవెల్‌లోకి పిఠాపురం నియోజకవర్గం

**కాకినాడ :** మూడు నెలల కింది వరకు ఓ లెక్క. ఇప్పుడు ఇంకో లెక్క. ఇప్పుడు పిఠాపురం అందరి పురం అయిపోయింది. మెగా కుటుంబమే కాదు.. సినీ ఆరిస్టులు, పవన్ కల్యాణ్ అభిమానులు అందరూ.. తమది పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అని చెప్పుకొంటున్నారు. ఏపీలో 175 నియోజకవర్గాలు ఒక ఎత్తు అయితే.. పిఠాపురం సెగ్మెంట్ మాత్రం సమ్‌థింగ్ స్పెషల్ అయిపోయింది. కారణం జనసేనాని పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండటమే. ఎన్నికలకు ముందు వరకు అన్ని నియోజకవర్గాలలాగే పిఠాపురం కూడా ఓ సెగ్మెంట్. ఇప్పుడు పిఠాపురం సినీ, పొలిటికల్ హబ్‌గా మారుతోంది.ఏపీలో పవన్ సొంత నియోజకవర్గం ఏది అంటే.. ఆయనకు కూడా అది బిగ్ క్వశ్చన్‌గానే ఉండేది. తాను అందరివాడిగా ఉండాలని అనుకుంటానని చెప్పేవారు పవన్. తనకంటూ ఒక సొంత నియోజకవర్గం ఉండాలన్న ఆలోచన కూడా లేదని చెప్పుకొచ్చేవారు. అయితే ఇప్పుడు పవన్ కేరాఫ్ పిఠాపురం అయిపోయింది. ఆయనకంటూ ఒక సొంత నియోజకవర్గం ఏర్పడింది. పవన్ కూడా తన మంత్రిత్వ శాఖలలో ఏ కొత్త నిర్ణయం తీసుకున్నా పిఠాపురం నుంచే ప్రారంభించాలని ఆదేశిస్తున్నారు. అక్కడ ఇల్లు కూడా తీసుకున్నారు.పవన్ సోదరుడు నాగబాబు పిఠాపురం నియోజకవర్గ బాధ్యతలను చూస్తున్నారు. పవన్ అందుబాటులో ఉన్నా లేకున్నా నాగబాబు మాత్రం జన సైనికులకు, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. జనసేనకు దక్కిన ఏకైక ఎమ్మెల్సీ సీటుని గెలిచిన హరిప్రసాద్ కూడా పిఠాపురాన్ని దత్తత తీసుకుంటానని చెప్పారు. ఇక జనసేన నాయకులు పలువురు పిఠాపురంలోని గ్రామాలను దత్తత తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ బయటికి వచ్చింది. మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ పిఠాపురంలో అపోలో హాస్పిటల్‌ను నిర్మించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకోసం అవసరమైన భూమి కోసం సెర్చ్ చేస్తున్నట్లు టాక్. రామ్‌చరణ్ సతీమణి ఉపాసన అపోలో యాజమాన్యంలో భాగం కావడంతో.. త్వరలోనే పిఠాపురంలో తమ ప్రాజెక్టును స్టార్ట్ చేస్తారని తెలుస్తోంది.మెగా కుటుంబంలో చాలా మంది హీరోలు ఉన్నారు. వారంతా కూడా తమకు తోచినట్లుగా పిఠాపురంలోని గ్రామాలను దత్తత తీసుకుని డెవలప్ చేయాలని చూస్తున్నారు. ఇప్పటికే పవన్ పుణ్యమా అని పిఠాపురంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. పవన్ మీద అభిమానంతో చాలామంది ఇతర ప్రాంతాల నుంచి వచ్చి భూములు కొని తమ ప్రాజెక్టులు పెట్టాలని అనుకుంటున్నారు. వీటితో పాటు మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది. మెగాస్టార్ చిరంజీవి తన మూవీ విశ్వంభర ప్రీ రిలీజ్ ఫంక్షన్ పిఠాపురంలో నిర్వహిస్తారని అంటున్నారు.ఎన్నికల్లో చెప్పినట్లుగానే పిఠాపురం నియోజకవర్గాన్ని.. ఏపీలోనే వేరే లెవల్‌కు తీసుకెళ్తున్నారు పవన్. రాజకీయ జీవితంలో కొనసాగినంత కాలం పవన్ పిఠాపురం నుంచే పోటీ చేస్తారన్న చర్చ జరుగుతోంది. ప్రభుత్వ నిధులతో పిఠాపురం రూపురేఖలు మార్చేందుకు పవన్ ప్లాన్ చేస్తున్నట్లు జనసైనికులు చెప్తున్నారు.

# మోదీనే అప్పులు చేశారు

కార్యక్రమం నిర్వహించారు. సీఎం రేవంత్ తో పాటుగా ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, సల్మాన్ ఖుర్షీద్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "అదానీ కుంభకోణంపై చట్ట సభల్లో సమాధానం ఇవ్వకుండా మోదీ పారిపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకు ప్రధానులు చేసిన అప్పు రూ.55వేల కోట్లు. పదకొండేళ్లలో ప్రధాని మోదీ చేసిన అప్పు లక్షా 15వేల కోట్లు. 16 మంది ప్రధానులు చేసిన అప్పు కంటే మోదీ రెండింతలు అప్పులు చేశారు. దేశంలో సాగునీటి ప్రాజెక్టులు తీసుకొచ్చిన ఘనత పండిట్ జవహర్ లాల్ నెహ్రూది. బ్యాంకుల జాతీయీకరణతో ఇందిరమ్మ పేదలకు బ్యాంకులను అందుబాటులోకి తెచ్చారు. సాహసోపేత నిర్ణయంతో పేదలకు భూములు పంచిన ఘనత ఇందిరమ్మది. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీ. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ ప్రవేశ పెట్టిన మహానేత రాజీవ్ గాంధీ. హమ్ దో.. హమారే దో అన్నట్లు మోదీ అమిత్ షా వ్యవహారం ఉంది. ప్రపంచాన్ని దోచుకునేలా ఆ ఇద్దరి వ్యవహార శైలి ఉంది. దుష్టచతుష్టయం దేశాన్ని దోచుకుంటోంది. సెబీ చైర్ పర్సన్ తక్షణమే రాజీనామా చేయాలి.. లేకపోతే కేంద్రమే ఆమెను తొలగించాలి జరిగిన కుంభకోణంపై ఈడీ విచారణ చేపట్టాలి. ఎంత గొప్ప స్థానంలో ఉన్నా పార్టీ పిలుపునిస్తే పాటించాల్సిందే అందుకే నేను ముఖ్యమంత్రినైనా ఒక కార్యకర్తగా నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చా.

### ట్విట్టర్ టిల్లు ఎందుకు మాట్లాడటంలేదు?

దేశానికి బీజేపీ ముప్పుగా మారింది. ఈ ముప్పును తొలగించాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉంది. కుంభకోణంపై బీఆరెస్ నేతలు బీజేపీని ఎందుకు ప్రశ్నించడంలేదు? వాళ్లు విలీనమైతరో మలినమైతరో మాకు సంబంధం లేదు. బీజేపీని కేసీఆర్ ఎందుకు ప్రశ్నించడంలేదు. ట్విట్టర్ టిల్లు కేటీఆర్ ఈ దోపిడీ పై ఎందుకు మాట్లాడటంలేదు. దేశ సంపదను దోచుకుంటున్న బీజేపీకి బీఆరెస్ అనుకూలం అనడానికి ఇది నిదర్శనం. జేపీసీపై బీఆరెస్ విధానం స్పష్టం చేయాలి. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని బీఆరెస్ నేతలు మాట్లాడుతున్నారు. మీ తాత ముత్తాతలు దిగొచ్చినా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏం చేయలేరు.

### విగ్రహంపై చేయి వేస్తే వీపు చింతపండే

రాజీవ్ విగ్రహంపై చేయి వేస్తే వీపు చింతపండే. ఎవడు తొలగిస్తాడో రావాలి.. తారీఖు చెప్పాలి. పదేళ్ల తరువాత ఈ సన్నాసులకు తెలంగాణ తల్లి గుర్తొచ్చింది. కనిపించే తెలంగాణ తల్లి సోనియమ్మ. ఆమె జన్మదినం డిసెంబర్ 9న సచివాలయంలోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తాం. మేం తెలంగాణ తల్లికి నిజమైన వారసులమని నిరూపించుకుంటాం. రైతు రుణమాఫీపై బీఆరెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ సన్నాసులను నమ్ముకుని రైతులు రోడ్డెక్కొద్దు. ఈ ప్రభుత్వం ఉన్నదే మీ కోసం మీ సమస్యలను పరిష్కారం కోసం. పదేళ్లు మిమ్మల్ని దోచుకు తిన్న ఈ బీఆరెస్ దోపిడీ దొంగలను నమ్మొద్దు. పదేళ్లలో వాళ్లు ఇచ్చింది ఎంత పది నెలల్లో మేం ఇచ్చింది ఎంత చర్చకు సిద్ధం. రాజీనామా చేయాల్సి వస్తుందని హరీష్ డ్రామాలు చేస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆరెస్ కు 39లో 9 కూడా మిగలవు" అని రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# ఆ కంపెనీలను వదిలిపెట్టబోం

కూడా ఎసెన్షియా కంపెనీ యాజమాన్యం ఇప్పటివరకు అందుబాటులోకి రాలేదని తెలిపారు. ఎసెన్షియా ఫార్మా కంపెనీ రెడ్ కేటగిరీ ఫ్యాక్టరీ అని ఈ ప్రమాదంలో 17 మంది చనిపోయారని అన్నారు. గత 5 ఏళ్లలో ఉమ్మడి విశాఖలో ఫ్యాక్టరీల్లో 119 ప్రమాదాలు జరిగాయని ఆ ఘటనల్లో 120 మంది మృతి చెందారని అన్నారు. నాలుగేళ్ల క్రితం ఎల్జీ పాలిమర్స్ ఘటనలో విషవాయువులు లీకైన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. అది అంత తీవ్రత ఉన్న విషవాయువు కానప్పటికీ ప్రమాదకర రసాయనాలు ఉన్నట్లు గుర్తించామని నష్టం మాత్రం జరిగిందని అన్నారు. ఎల్జీ పాలిమర్స్ ఘటనలో హైపవర్ కమిటీ వేసినా.. చర్యలు మాత్రం లేవని అన్నారు.

# రేవంత్ - రాహుల్ మధ్య చాలా విభేదాలు

చెప్పింది నిజం. రైతుల ఖాతాలకు రూ. 7500 కోట్లు మాత్రమే చేరినయ్. అమలు అమలు చేయలేని చేతగానితనంతో సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతుంటే మంత్రులు ఇరుక్కపోతున్నారు. రుణమాఫీ పేరుతో ఎన్నో మీటింగ్ లు పెట్టి ఇన్ని నెలల తమాషా తర్వాత రైతుబంధు రెండు విడతల్లో రూ. 7500 కోట్లు మాత్రమే ఇచ్చారు. రాష్ట్రం అప్పుల పైన రేవంత్ రెడ్డి సర్కార్ అసత్యాలు, దుష్ప్రచారాలు చేస్తోంది. జీతభత్యాలు లాంటి కచ్చితమైన ఖర్చులు పోను రాష్ట్రం రెవెన్యూ సర్ ప్లేస్ స్టేట్ గా ఉంది. 2014 లో 300 కోట్లు రెవెన్యూ సర్ ప్లేస్ ఉంటే 2023 లో రూ. 5900 కోట్లు సర్ ప్లేస్ గా వారికి ఇచ్చాం. తమ చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకోవటం కోసం సీఎం, మంత్రులు అప్పులపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కేవలం ప్రజా అంశాల నుంచి దృష్టి మరలించేందుకే సీఎం రేవంత్ రెడ్డి బజారు భాష మాట్లాడుతున్నాడు. రైతు రుణమాఫీ పైన అబద్దాలు చెప్పినందుకు ముఖ్యమంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఆగస్టు 15లోగా ఎలాగు రుణమాఫీ చేయలేదు. కనీసం ఎప్పటిలోగా చేస్తారో అదైనా ముఖ్యమంత్రి చెప్పాలి. రైతు భరోసాను ఎప్పటిలోగా రైతుల ఖాతాలో వేస్తారో కూడా చెప్పాలి.

### రాహుల్ గాంధీకి, రేవంత్‌కు విభేదాలు

రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డికి మధ్య చాలా విభేదాలు ఉన్నాయి. రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డికి ప్రధానితో పాటు అనేక అంశాలపై విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. అదానీ సంస్థల అక్రమాలపైన హిండెన్ బర్గ్ ఇచ్చిన నివేదికపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేయించాలని మేము ముందు నుంచి డిమాండ్ చేస్తున్నాం. 10 సంవత్సరాల పాటు మా మెడ మీద కత్తిపెట్టినా సరే అదానీని రాష్ట్రంలోకి రానివ్వలేదు. ప్రధాని విద్యుత్ మీటర్లను, అదానీ బొగ్గును తెలంగాణలోకి రానియ్యలేదు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాజస్థాన్, తెలంగాణలో అదానీ వ్యాపారాలు చేస్తున్నారు. 12,400 కోట్ల రూపాయల మేరకు అదానీతో పెట్టుబడులకు సంబంధించి రేవంత్ రెడ్డి స్వయంగా ఎంఓయూ కుదుర్చుకున్నాడు. అసలు అదానీ మంచివాడా చెడ్డవాడా అనే విషయాన్ని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి లు కూర్చొని తేల్చుకొని తమ అభిప్రాయం చెప్పాలి. తెలంగాణ తల్లి అంటే తెలంగాణ జాతికి సంబంధించిన అస్తిత్వానికి ప్రతీక. అద్భుతంగా కట్టుకున్న సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలన్నది తెలంగాణ ప్రజల ఆకాంక్ష. రాహుల్ గాంధీ అయ్య విగ్రహం పెట్టి రాహుల్ గాంధీ దగ్గర మార్కులు కొట్టేయాలని రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడని నేను కూడా అనవచ్చు. రేవంత్ రెడ్డి తన పార్టీ నాయకుల దగ్గర మార్కులు వేయించుకోవడానికి తెలంగాణ జాతి మొత్తాన్ని అవమానిస్తున్నారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడానికి రేవంత్ రెడ్డికి ఉన్న సమస్య ఏమిటి? అంజయ్యను అవమానించిన రాజీవ్ గాంధీ విగ్రహం అంజయ్య పార్క్ ముందు పెట్టడంలో అంతర్యం ఏమిటి? గాంధీ విగ్రహాన్ని గాడ్సే పెడితే ఎంత దరిద్రంగా ఉంటదో.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని రేవంత్ రెడ్డి లాంటి తెలంగాణ ద్రోహి పెడితే అంతే దారుణంగా ఉంటుంది.

### మీ 8 మంది ఎంపీలు గాడిదలు కాస్తారా?

కాంగ్రెస్ నాయకులు ఇదే అహంకారంతో మాట్లాడితే మేము అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నాయకుల పేర్లతో ఉన్న ప్రతి పథకం పేరును కచ్చితంగా మారుస్తాం. 9 నెలలలో రేవంత్ రెడ్డి సాధించిన గొప్ప విజయం ఢిల్లీకి 20 సార్లు పోయిరావడం. తెలంగాణ నుంచి రాజ్యసభకు ఇతర ప్రాంత వ్యక్తి అభిషేక్ మను సింఘ్వీని పంపారు. ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అన్ని పదవులను తెలంగాణేతరులకు అప్పజెప్పుతుంది. అభిషేక్ మను సింఘ్వీ తెలంగాణ కోసం కొట్లాడుతాడు అని ముఖ్యమంత్రి అంటే మరి తెలంగాణ నుంచి ఎంపికైనా ఎనిమిది మంది ఎంపీలు గాడిదలు కాస్తారా? మాదిగ సామాజిక వర్గానికి రాజ్యసభ స్థానం ఇస్తామని చెప్పి మోసం చేసి అభిషేక్ మను సింఘ్వీ కి ఇచ్చారు" అని కేటీఆర్ అన్నారు.

# రేషన్ కార్డుదారులకు రేవంత్ సర్కార్ శుభవార్త

కీలక విషయాలపై చర్చించారు. అయితే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం కచ్చితంగా ఇస్తామమని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది జనవరి నుంచే తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులందరికీ సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. మరోవైపు రేషన్ బియ్యం దారి తప్పితే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. రేషన్ బియ్యం సరఫరాలో అక్రమాలకు పాల్పడితే డీలర్‌షిప్ రద్దు చేయటమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అయితే రేషన్ కార్డుదారులకు సన్నబియ్యంతో పాటు గోధుమలు కూడా ఇవ్వాలని యోచిస్తున్నట్లు తెలిపారు ఉత్తమ్. ఈ గోధుములు బియ్యంలా పూర్తి ఉచితంగా కాకుండా సబ్సిడీతో ఇవ్వాలని సర్కార్ ఆలోచిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు తెలంగాణలో ఖాళీగా ఉన్న 1629 రేషన్ డీలర్ల భర్తీకి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.ఇదిలా ఉంటే ఇక తెలంగాణ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీపై ఇప్పటికే సబ్ కమిటీ కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అయితే రాష్ట్రంలోని అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని నిర్ణయించటంతో పాటు పాత రేషన్ కార్డుల స్థానంలోనూ నూతనంగా స్వైప్ కార్డుల తరహా రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే కొత్తగా మంజూరు చేసే రేషన్ కార్డుల విషయంలో పలు నిబంధనలు పెట్టాలని ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారి వార్షిక ఆదాయం లక్షన్నరగానూ మాగాణి మూడున్నర ఎకరాలు, చెలక ఏడున్నర ఎకరాలు ఉండాలని ఇక పట్టణ ప్రాంతాల్లో ఉంటున్నవారి వార్షిక ఆదాయం 2 లక్షలు ఉన్నవారికే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయానికి వచ్చినట్ట తెలుస్తోంది. అయితే ఈ నిర్ణయంపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

# సీఎం రేవంత్ మాట తప్పారు

వేడుకున్నట్లు చెప్పారు. రుణమాఫీ కాని రైతులు ఆవేదనతో రొడ్డెక్కితే వారిపై అక్రమ కేసులు పెట్టారని మండిపడ్డారు. బెదిరింపులతో వారి ఆగ్రహాన్ని అడ్డుకోలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎన్నికల ముందు రైతుల రుణం తీరుస్తామని మోసపు వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ నేడు వారితో రణం చేస్తుందని ఫైరయ్యారు.'రుణమాఫీ చేయమని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. ప్రజా పాలన అంటే అణచివేయడమేనా? నిరసన చెప్పే హక్కు అన్నదాతలకు లేదా? రాష్ట్ర వ్యాప్తంగా రుణమాఫీతో సహా అన్ని హామీలు అమలు చేసే వరకు ప్రజల తరపున బీఆర్ఎస్ పోరాడుతుంది. ఓ వైపు ప్రజాపాలన అంటూనే రైతులకు నోటీసులు ఇస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు పేరుతో ప్రజలను అడ్డంగా మోసం చేశారు. ఆ తరువాత పార్లమెంట్ ఎన్నికల్లోనూ దేవుళ్ల మీద ఒట్టు పెట్టి నిండా ముంచారు. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని చెప్పారు. రుణమాఫీ ఎక్కడైందో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు చూపించాలి. రుణమాఫీపై ప్రశ్నిస్తే రేవంత్ రెడ్డి తనను వాగులో దూకమని మాట్లాడారు. ఆయనలా నేను దిగజారుడు వ్యాఖ్యలు చేయదలుచుకోలేదు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు రేవంత్ సంగతి వారే చూసుకుంటారు. దేవుడి మీద ఒట్టు పెట్టి మాట తప్పితే అది రాష్ట్రానికి అరిష్టం. అందుకే నేను రేవంత్ చేసిన పాపానికి ప్రజలను శిక్షించొద్దని యాదాద్రికి వచ్చి వేడుకుంటున్నా. మాట తప్పిన రేవంత్ ప్రాయశ్చిత్తం చేసుకోలేదు కాబట్టే మేము దేవుడికి ప్రార్థనలు చేస్తున్నాం. అని హరీశ్ రావు అన్నారు.

# వక్ఫ్ బిల్లుపై తేల్చేసిన జగన్

వైసీపీ అధినేత జగన్ వక్ఫ్ చట్టంతో పాటు ఇతర సమస్యలపైనా వారితో చర్చించారు. ముస్లిం మైనారిటీల సమస్యలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రత్యేక దృష్టి పెట్టిందని వారికి జగన్ గుర్తుచేశారు. ముస్లింల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశామని, ముస్లిం మైనారిటీలకు సంబంధించిన ప్రతి అంశంపై తమ పార్టీ తొలి నుంచి అండగా నిలిచిందని జగన్ తెలిపారు. వైసీపీ తప్పకుండా ముస్లింల వెంట నడుస్తుందని, వక్ఫ్ బిల్లుపై వారు ప్రస్తావిస్తున్న అన్ని అంశాలను తమ పార్టీ ఎంపీలు పార్లమెంటులో లేవనెత్తుతారని జగన్ హామీ ఇచ్చారు. పార్లమెంటు సంయుక్త కమిటీలో సభ్యుడిగా ఉన్న ఎంపీ విజయసాయిరెడ్డి ఈ విషయంలో చొరవ తీసుకుని, మీ అన్ని అభ్యంతరాలను పార్లమెంటు దృష్టికి తీసుకెళ్తారని జగన్ ముస్లిం నేతలకు తెలిపారు. వక్ఫ్ భూముల్లో దాదాపు 70 శాతానికి పైగా కబ్జాలో ఉన్నాయని, కొత్తగా ప్రతిపాదించిన వక్ఫ్ చట్టంలో రూపొందించిన నిబంధనల ద్వారా తమ భూములు తమకు దక్కకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని జగన్ తో భేటీలో ముస్లిం నాయకులు తెలిపారు. కొత్త వక్ఫ్ బిల్లును మొత్తం వ్యవస్థను నిర్వీర్యం చేసేలా ఉందన్న వారు, ఆ బిల్లును వైసీపీ వ్యతిరేకించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించడం వల్లనే, కేంద్రం దాన్ని జేపీసీకి పంపిందని గుర్తు చేశారు.

# ప్రాణాంతకంగా మారుతున్న డెంగ్యూ ఫీవర్

చేయించుకోవడం వల్ల ఎక్కువగా కేసులు నమోదవుతున్నాయి డెంగ్యూ బారిన పడినా లోకల్ వైద్యం చేయించుకుంటూ ఎక్కువ సంఖ్యలో గ్రామీణులు ఉంటారని అంచనా వేస్తున్నారు.

### డెంగ్యూ ఫీవర్‌ను నిర్లక్ష్యం చేస్తే తీవ్ర ఆరోగ్య సమస్యలు

డెంగ్యూ ఫీవర్ అత్యంత ప్రమాదకరమైనది. నిర్లక్ష్యం చేస్తే ప్లేట్ లెట్స్ పడిపోవడమే కాదు అంతర్గతంగా రక్త స్రావం జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. డెంగ్యూ ఫీవర్‌కు సరైన చికిత్స తీసుకోకపోతే అనేక సమస్యలు వస్తాయని అంటున్నారు. డెంగ్యూ సోకినప్పుడు వచ్చే హై ఫీవర్ వల్ల చెమటలు పట్టడం, శ్వాస తీసుకోవడం సమస్యగా మారడం వంటి ఇబ్బందులు వస్తాయి. బాడీలో సోడియం , పొటాషియం వంటివి తగ్గిపోవడానికి కారణం అవుతాయి. ఇప్పటికే ఇతర సమస్యలు ఉంటే పెద్ద ఎత్తున డెంగ్యూ ప్రాణాంతకం అయ్యే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు ఇప్పటికే స్పష్టం చేశారు.

### తెలంగాణలో నమోదవుతున్న కేసుల్లో సగం హైదరాబాద్‌లోనే

తెలంగాణలో ఈ ఏడాది ఇప్పటి వరకూ 4100 కేసులు నమోదయ్యాయి. సగానికి పైగా హైదరాబాద్‌లోనే రికార్డవుతున్నాయి. ప్రతీ సారి వర్షాకాలం సమయంలోనే ఎక్కువగా ఈ కేసులు నమోదవుతాయి. అందుకే డెంగ్యూ సీజన్ గా కూడా చెబుతూంటారు. అందుకే జ్వరం వచ్చినప్పుడు వెంటనే వైద్యుడ్ని సంప్రదించాలి మామూలు జ్వరమే అని నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్య పరంగా అనే సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది.

### ఇంట్లో దోమలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

డెంగ్యూ పూర్తిగా దోమ కాటు వల్లనే వస్తుంది. డెంగ్యూ కు కారణం అయ్యే దోమ మోకాళ్ల లోపు ఎత్తులో మాత్రమే ఉంటుంది. అంత కంటే కిందనే కుడుతుందని చెబుతున్నారు. అందుకే వర్షాకాలం ఇళ్లలో ఎక్కడా నీటి చెలమలు లేకుండా చూసుకోవాలి. అన్నీశుభ్రంగా ఉంచుకోవాలి. అంతే కాదు ఖచ్చితంగా దోమల నివారణకు ఏదో ఒకటి ఉపయోగించాలని సలహాలిస్తున్నారు. అన్నింటి కంటే ముఖ్యంగా ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలని అంటున్నారు. సాధారణంగా జ్వరం వస్తుంది పోతుంది కానీ డెంగ్యూ ఫీవర్ వస్తే చాలా తీసుకుపోతుంది డబ్బు, ఆరోగ్యం సహా అన్నీ. అందుకే ఈ జ్వరం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సలహాలిస్తున్నారు.

# ఫార్మా ప్రమాద బాధితులకు సీఎం చంద్రబాబు పరామర్శ

అనకాపల్లి (ప్రశ్న న్యూస్)అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా కంపెనీ ప్రమాదంలో బాధితులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు. విజయవాడ నుంచి విశాఖపట్నం చేరుకున్న ఆయన నేరుగా మెడికవర్ ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న ప్రమాద క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులతో మాట్లాడి త్వరగా కోలుకునేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అండగా ఉంటామని భరోసా నింపే ప్రయత్నం చేశారు భయపడకుండా ధైర్యంగా ఉండాలన్నారు.మెడికవర్ ఆస్పత్రి డాక్టర్లతో మాట్లాడి చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత బాధితుల కుటుంబసభ్యులతో కూడా మాట్లాడారు వారికి ధైర్యం చెప్పారు. అచ్యుతాపురం సెజ్‌లో ఫార్మా కంపెనీలో జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసిందన్నారు చంద్రబాబు. ఈ ప్రమాదంలో 17 మంది చనిపోగా 35మందికిపైగా గాయాలయ్యాయని క్షతగాత్రుల్లో 10 మంది తీవ్రంగా, మిగిలిన వారు స్వల్పంగా గాయపడ్డారన్నారు. ఆస్పత్రుల్లో ఎంత ఖర్చు అయినా బాధితులందరికీ ఉత్తమ వైద్య సేవలందిస్తామని అవసరమైన వారికి ప్లాస్టిక్ సర్జరీ కూడా చేయిస్తామన్నారు. అచ్యుతాపురం ఫార్మా కంపెనీ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు చంద్రబాబు రూ.కోటి పరిహారం ప్రకటించారు. ఈ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారు పూర్తి ఆరోగ్యవంతులై తిరిగి రావాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లోనూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన వారికి రూ.50లక్షలు.. స్వల్ప గాయాలైన వారికి రూ.25లక్షల చొప్పున పరిహారం అందజేస్తామని ప్రకటించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# దేశంలోనే తొలిసారిగా.. ఒకేరోజు గ్రామసభలు

వేల 326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభల నిర్వహణకు నడుం బిగించారు. ఈ విషయంపై విలేకర్ల సమావేశం నిర్వహించిన పవన్ కళ్యాణ్.. దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఏపీవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. దేశంలోనే మొదటిసారి భారీ స్థాయిలో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు పారదర్శక, జవాబుదారీ పాలన అందిస్తామని మాటిచ్చామన్న పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట ప్రకారమే పంచాయతీలు సుసంపన్నం కావాలనే లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం ముందడుగు వేస్తున్నట్లు చెప్పారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలను నిర్వహించి, గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రజలంతా కలిసి తీర్మానాలు చేస్తారని పవన్ కళ్యాణ్ వివరించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులను గ్రామాల్లో చేయనున్నట్లు వెల్లడించారు. దీనిద్వారా మొత్తం 9 కోట్ల పనిదినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కలుగుతుందన్నారు. మరోవైపు ఏపీలోని ప్రతి గ్రామానికి ఓ ప్రత్యేకత ఉందన్నారు పవన్ కళ్యాణ్. కళలు, ఆహార పదార్థాల తయారీ, వస్త్రాల తయారీ, ఇతర కళాకృతుల తయారీ వంటి వాటికి మన గ్రామాలు ప్రత్యేకమన్నారు. గ్రామ సభలలో ఇలాంటి ప్రత్యేకతలను గుర్తించి ప్రోత్సహిస్తామన్నారు. అలాగే అక్కడ తయారయ్యే ఉత్పత్తులను ఎగుమతి చేసి సంపద సృష్టించే మార్గాలను అన్వేషిస్తామని చెప్పారు. అలాగే గ్రామ పంచాయతీలకు సంబంధించిన స్థలంలో కలపను పెంచుతామన్నారు పవన్ కళ్యాణ్. దీని ద్వారా పంచాయతీల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే మూగజీవాలకు నీటి వసతి కల్పించేలా గుంతలను తవ్వించే వంటి పనులను ఉపాధి హామీ పనుల కింద చేపడతామని పవన్ కళ్యాణ్ వివరించారు.

# తెలంగాణలో గ్రూప్-2 పరీక్షల కొత్త షెడ్యూల్ విడుదల

మొదటి సెషన్ లో ఉంటుంది. పేపర్ 2లో హిస్టరీ, పాలిటీ, సొసైటీ పరీక్షను రెండో సెషన్‌లో నిర్వహిస్తారు. పేపర్ 3 ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్ పై ఉండనుంది. ఇది 16వ తేదీ మొదటి సెషన్‌లో నిర్వహిస్తారు. ఇక పేపర్ 4 తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర అవతరణపై ప్రశ్నలు ఉండగా.. దీన్ని 16న రెండో సెషన్‌లో నిర్వహించనున్నారు.


### ఆగస్టులో జరగాల్సి ఉండగా డిసెంబర్ కు పోస్ట్ పోన్

మొత్తం 783 పోస్టుల భర్తీకి గ్రూప్ 2 పరీక్ష జరుగుతోంది. ఈ గ్రూప్ 2 పరీక్షలు నిజానికి ఆగస్టు 7, 8వ తేదీల్లోనే జరగాల్సి ఉంది. కానీ కొద్దిగా అదే సమయంలో డీఎస్సీ కూడా ఉంది. వీటి మధ్య కేవలం వారం రోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో నిరుద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. నిరసనలు కూడా చేశారు. దీంతో వారి డిమాండ్ ను తెలంగాణ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేసింది. తాజాగా గ్రూప్ 2 పరీక్ష షెడ్యూల్‌ను టీజీపీఎస్సీ ప్రకటించింది

# అత్యాచారాలపై కఠిన చట్టం చేయండి

లేఖ రాశారు. ఇలాంటి తీవ్రమైన నేరాలకు పాల్పడేవారిపై వేగంగా, కఠిన చర్యలు తీసుకునేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని దీదీ సూచించారు. ఇక ఇలాంటి కేసులకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి 15 రోజుల్లోనే విచారణ పూర్తి చేసి శిక్షలు విధించాలని కోరారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఉన్న ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో విధుల్లో ఉన్న ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య జరిగిన ఘటన దేశవ్యాప్తంగా పెను సంచలనంగా మారిన వేళ ప్రధాని మోదీకి మమతా బెనర్జీ లేఖ రాయడం తీవ్ర ప్రాధాన్యం సంతరించుకుంది. దేశవ్యాప్తంగా మహిళలు, బాలికలు, చిన్నారులపై రోజూ జరుగుతున్న లైంగిక దాడులు తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్నాయని వీటిని నియంత్రించేందుకు కఠిన చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ మమతా బెనర్జీ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. కోల్‌కతాలో డాక్టర్‌పై హత్యాచార ఘటన ప్రస్తుతం దేశం మొత్తాన్ని తీవ్రంగా కుదిపేస్తున్న వేళ ప్రధాని మోదీకి దీదీ లేఖ రాయడం గమనార్హం. దేశంలో నిత్యం దాదాపు 90 లైంగిక దాడుల కేసులు నమోదవడం ప్రజల్లో తీవ్ర భయోత్పాతం కలిగిస్తోందని ప్రధానికి రాసిన లేఖలో మమతా బెనర్జీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు అలపన్ బందోపాధ్యాయ్ గురువారం వెల్లడించారు.
దేశవ్యాప్తంగా మహిళలపై పెరుగుతున్న అరాచకాలు సమాజంలో విశ్వాసాన్ని, మనస్సాక్షిని ప్రభావితం చేస్తున్నాయని ప్రధానికి రాసిన లేఖలో దీదీ పేర్కొన్నారు. మహిళలు ఈ సమాజంలో భద్రత, నమ్మకంతో జీవించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందని ఆ లేఖలో మమతా బెనర్జీ ప్రస్తావించారు. ఇలాంటి అరాచకాలకు చరమగీతం పాడేందుకు చర్యలు తీసుకోవడం మన కర్తవ్యమని తెలిపారు. ఇలాంటి అత్యంత హేయమైన నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా కేంద్ర ప్రభుత్వం ఒక కఠిన చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా తక్షణమే ఈ కేసులను వేగంగా విచారణ జరిపేందుకు ఫాస్ట్‌ట్రాక్ స్పెషల్ కోర్టులను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని బెంగాల్ ముఖ్యమంత్రి కోరారు. ఇలాంటి దారుణమైన కేసుల్లో 15 రోజుల్లోనే విచారణ ముగిసేలా చూడాలని ఆమె ప్రధానికి రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

# శ్రీశైలం దేవస్థానం లో సామవేదం వారిచే ప్రవచనాలు



శ్రీశైలం (ప్రశ్న న్యూస్)ధార్మిక కార్యక్రమాలలో భాగంగా దేవస్థానం ఈ నెల 24 నుంచి ప్రఖ్యాత ప్రవాచకులు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మగారిచే 'గణేశగాథలు' అనే అంశంపై ప్రవచన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. మొత్తం 9 రోజులపాటు జరిగే ఈ ప్రవచనం సెప్టెంబరు 1వ తేదీతో ముగియనున్నాయి. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ప్రతీరోజు సాయంకాలం గం. 7.00 నుండి గం.8.30ల వరకు ఈ ప్రవచన కార్యక్రమం నిర్వహించబడుతుంది.కాగా ఈ కార్యక్రమములో ప్రవాచకుల వారు పలు పురాణాలులోని గణపతి ఆవిర్భావ గాథలు, గణపతి తత్తం, గణపతి స్వరూపంలోని అంతరార్థాలు, గణపతి మహిమావిశేషాలు, మొదలైన అంశాలను తెలియంచెబుతారు. ప్రవచనములో సందర్భానుసారంగా శ్రీశైల క్షేత్ర మహిమా విశేషాలను కూడా వివరిస్తారు.కావున భక్తులందరు కూడా ఈ కార్యక్రమానికి విచ్చేసి ప్రవచనాలను విని తరించవలసినదిగా కోరుచున్నాము.

# రాజుకున్న రుణమాఫీ రగడ

**- ఆందోళనకు సిద్ధమైన రైతులు - ఉమ్మడి రెడ్డి సంఘం ప్రకటన..**

**మేడిపల్లి :** ఎరువులు విత్తనాలు, పురుగు మందులు ఇలా నకిలీలతో అనేక సందర్భాల్లో మోసపోయే రైతులు ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పథకంలో పేర్లు లేకపోవడంతో మరోసారి మోసపోయామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..రెండు లక్షల వరకు పంట రుణాలను అందరికీ ఒకేసారి మాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు దఫాలుగా మాఫీ ప్రకటనతో. మొదటి విడత రుణమాఫీ జూలై 18న,రెండో విడత జూలై 30న,మూడో విడత ఆగస్టు 15న తో రుణమాఫీ అవుతుందని ఆనందం వ్యక్తం చేసిన రైతుల్లో. అనేకమంది రైతుల పేర్లు గల్లంతు కావడంతో ఆందోళన నెలకొంది.. దీంతో రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుంది..మొదటి జాబితాలో మాఫీ కాని వారికి రెండో విడతలో అవుతుందని,రెండో విడతలో కూడా తమ పేర్లు కనిపించకపోవడంతో ఫిర్యాదు చేసే రైతుల సంఖ్య ఎక్కువయింది. దీంతో మూడో విడత వరకు ఓపిక పట్టాలని సూచించడంతో రైతులందరూ ఇప్పటివరకు ఎదురు చూశారు. మొదటి రెండు విడతల్లో రుణమాఫీ జరగలేదని స్పష్టంగా రైతులకు తెలిసినా మిన్న కుండిపోయారు.రేపో మాపో మాఫీ అవుతుందన్న ఆలోచించి ఓపిక పట్టిన రైతన్నకు మూడో విడతలోనూ తమ పేర్లు లేకపోవడంతో గ్రామాల్లో రైతుల్లో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. గురువారం రోజున మేడిపల్లి మండల కేంద్రంలోని పిఎన్ఆర్ గార్డెన్లో రైతులు సమావేశమయ్యారు.. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పునరాలోచించుకొని రుణమాఫీలో పేర్లు రానీ రైతులందరి జాబితా ప్రకటించి బేషరతుగా రుణమాఫీ చేయాలని..లేదంటే ఈనెల 29న ఉమ్మడి మేడిపల్లి మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మేడిపల్లి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహిస్తామని రైతులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల రెడ్డి సంఘం అధ్యక్షులు నోముల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి రాజారెడ్డి, కోశాధికారి కాలగిరి రాజేందర్ రెడ్డి,సభ్యులు సురకంటి రవీందర్ రెడ్డి,సల్ల మల్లారెడ్డి,దొంగ రవీందర్,బద్దం రాజారాం, సురకంటి గంగారెడ్డి, సురకంటి అంజిరెడ్డి,వేముల కర్ణాకర్ రెడ్డి, కొంగరి వినోద్ రెడ్డి, ఆన్రెడ్డి తిరుపతిరెడ్డి,గడ్డం కృష్ణారెడ్డి, మిట్టపల్లి లక్పతి రెడ్డి, గడ్డం లింగారెడ్డి, నల్ల మధుసూదన్ రెడ్డి,గడ్డం రవీందర్ రెడ్డి పాల్గొన్నారు

# చిరు వ్యాపార బాధితులను పరామర్శించిన కొండా మురళి

**వరంగల్ జిల్లా** పోచమ్ మైదాన్ లో ఇటీవల తొలగించిన డబ్బాల బాధితులను కొండా మురళి పరామర్శించారు. అయన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పై కౌంటర్ వేసారు. బీసీ నాయకుడివి అయి.. పేద బీసీ ప్రజలకు అన్యాయం చేస్తావా. నేను యునానిమస్ గా గెలిచి, పార్టీ మారడంతో రాజీనామా చేసినా. నువ్వు పార్టీ పరంగా గెలిచి పార్టీ మారావు..

దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ గెలువని అన్నారు. ఇలాంటి పనులు మానుకోవాలని హెచ్చరించారు. లేని పక్షంలో అధిష్టానానికి ఫిర్యాదు చేస్తారని అన్నారు. ఇక్కడ కొండ మురళి హవ నడుస్తుంది. మీరు ఇక్కడే ఉండండి.. ఎవరు అడ్డు వచ్చినా చూసుకుంటానని హామీ ఇచ్చారు. తొలగిం చింది మా ప్రభుత్వం అయినా.. తమకు ప్రజలే ముఖ్యమనీ అన్నారు. కొండా దంపతులు ఉన్నంతవరకు ఎవరికి అన్యాయం జరగనివ్వమని అన్నారు. ప్రభుత్వం చేసిన నష్టానికి 11మంది బాధితులకు అండగా మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం చేసారు కొండమురళి.

# ఓవర్ నైట్‌లో బ్యూటీ తలరాతే మారిపోయింది



ఇమాన్వీ ఇస్మాయిల్... మొన్నటి వరకు ఈ పేరు పెద్దగా ఎవరికీ పరిచయం లేదు. అయితే ఒక్క ఫొటోతో ఈ బ్యూటీ తలరాతే మారిపోయింది. ఓవర్ నైట్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది. ప్రభాస్, హనురాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమాలో ప్రభాస్‌కు జోడిగా.. ఇమాన్వీ ఇస్మాయిల్ నటిస్తోన్న విషయం తెలిసిందే. అప్పటి వరకు కేవలం యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లకు మాత్రమే పరిమితమైన ఈ బ్యూటీపై ఒక్కసారిగా ఇండస్ట్రీ దృష్టి పడింది. సీతారామం చిత్రంతో మృణాల్‌ను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసిన హను రాఘవపూడి, ఇప్పుడు మరో బ్యూటీని ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాడు. ఇటీవల సినిమా పూజా కార్యక్రమంలో ప్రభాస్‌తో దిగిన ఫొటోతో ఇమాన్వీ ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఒక్కసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ బ్యూటీ ఫాలోవర్ల సంఖ్య ఏకంగా లక్ష మంది ఫాలోవర్లు పెరిగిపోయారు. దీంతో ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ బ్యూటీ గురించే చర్చ నడుస్తోంది. ఇంకా సినిమా షూటింగ్ కూడా ప్రారంభమవ్వకముందే ఇమాన్వీకి ఆఫర్లు క్యూ కడుతున్నాయని తెలుస్తోంది. బడ నిర్మాతాలు తమ తదుపరి చిత్రాల్లో హీరోయిన్‌గా ఇమాన్వీని తీసుకోవడానికి అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారని తెలుస్తోంది. అయితే ప్రభాస్‌తో సినిమా పూర్తయ్యేంత వరకు మరో సినిమాకు అంగీకరిచకూడదని దర్శకుడు హను రాఘవపూడి ఒక కండిషన్ పెట్టాడని సమాచారం. అంతేకాకుండా మైత్రి మూవీ మేకర్స్ వరుసగా మూడు సినిమాలు తమ ప్రొడక్షన్ హౌజ్‌లోనే చేసేలా అగ్రిమెంట్ చేసుకున్నారని కూడా వార్తలు వస్తున్నాయి. ఏది ఏమైనా ఈ బ్యూటీ లైఫ్ మాత్రం ఒక్క రోజులోనే మారిపోయిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇకా సినిమా షూటింగ్ కూడా మొదలవ్వకముందే.. ఇమాన్వీకి వరుస ఆఫర్లు క్యూ కడుతున్నట్లు వార్తలు వస్తుండడంతో రాత్రికి రాత్రి ఈ బ్యూటీ ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. మరి ప్రభాస్ సినిమా తర్వాత ఇమాన్వీ క్రేజ్ ఎంతలా పెరుగుతుందో చూడాలి.

ఇదిలా ఉంటే ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్‌లో వస్తున్న సినిమాను స్వాతంత్రానికి ముందు జరిగిన సంఘటనల నేపథ్యంలో తెరకెక్కిస్తోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించి విడుదల చేసిన కాన్సెప్ట్ ఫొటో సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.


## చీరలో మిల్కీ బ్యూటీ
# గ్లామర్ బ్లాస్ట్



స్టార్ హీరోయిన్ తమన్నా సౌత్ మరియు బాలీవుడ్ పరిశ్రమల్లో మంచి క్రేజ్ ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కథానాయికగా ఎన్నో సక్సెస్‌ఫుల్ సినిమాలు చేసిన ఆమె గత కొంతకాలంగా స్పెషల్ సాంగ్స్ తోనూ ప్రేక్షకులను అలరిస్తోంది. తనకు ఉన్న గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ స్కిల్స్ తో ఏ సినిమాలో ఐటెం సాంగ్ చేసినా, సినిమా హిట్ అయ్యే అవకాశం పెరుగుతుందని అనిపిస్తుంటుంది.కెరీర్ మొదట్లోనే, బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటించిన 'అల్లుడు శీను' చిత్రంలోని "లబ్బర్ బొమ్మ" పాటలో తన డ్యాన్స్ తో ప్రేక్షకులను ఎట్రాక్ట్ చేసింది. తర్వాత "జై లవకుశ", "గని", "స్పీడున్నోడు" వంటి చిత్రాలలో చేసిన స్పెషల్ సాంగ్స్ కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించాయి. అయితే, ఆ మధ్య విడుదలైన సూపర్ స్టార్ రజినీకాంత్ "జైలర్" సినిమాలోని "నువ్వు కావాలయ్యా" పాటలో తమన్నా గ్లామర్ షోతో మరోసారి తన ప్రత్యేకతను చూపించింది. ఈ పాటకు వచ్చిన సక్సెస్ సినిమాకు ముందస్తు హైప్ ను పెంచడంలో కీలక పాత్ర పోషించింది. అంతే కాదు, తమన్నా పెంచిన గ్లామర్ డోస్ వల్ల పాట ట్రెండింగ్ లో నిలిచింది. తాజాగా తమన్నా మరో స్పెషల్ సాంగ్ తో సందడి చేసిన విషయం తెలిసిందే. ఈసారి బాలీవుడ్ లో స్త్రీ 2 మూవీలో "ఆజ్ కా రాత్" అనే స్పెషల్ సాంగ్ లో చిందులేసింది. 2018లో విడుదలైన 'స్త్రీ' మూవీలో నోరా ఫతేహి ఐటెం సాంగ్ చేస్తే, ఇప్పుడు సీక్వెల్ లో తమన్నా గ్లామర్ తో అదరగొట్టింది. ఇక సోషల్ మీడియాలో కూడా అమ్మడు తన గ్లామర్ తో ట్రెండ్ అవుతోంది. రీసెంట్ గా ఫొటో షూట్ లో అమ్మడు చీరలో మాయ చేసేసింది. ఒక స్టిల్ లో చీరకొంగు పై అలా నీళ్ళు చల్లుతూ కనిపించింది. గతంలో ఎన్నోసార్లు గ్లామర్ స్టిల్స్ ఇచ్చిన అమ్మడు ఈ రేంజ్ లో మ్యాజిక్ చేయలేదని కొందరు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ప్రస్తుతం తమన్నా పలు చిత్రాలలో నటిస్తూ, స్పెషల్ సాంగ్స్ తోనూ దూసుకెళ్తోంది. అయితే, గ్లామర్ సాంగ్స్ కన్నా కొత్త కథాంశాలున్న చిత్రాల్లో నటనకు ప్రాధాన్యత ఇస్తే, ఆమె కెరీర్ మరింత మెరుగ్గా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

# 'విశ్వంభర' పోస్టర్ వచ్చేసింది

పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత, మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ.. ఫ్యాన్స్‌లో మరింత జోష్ నింపేందుకు విశ్వంభర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది యూవీ క్రియేషన్స్ సంస్థ. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారీ సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర'. 'బింబిసార' విజయం తర్వాత వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. విక్రమ్, వంశీధర్ రెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ నిర్మాతలు. త్రిష, ఆషిక రంగనాథ్ ఈ సినిమాలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ రోజు చిరంజీవి బర్త్ డే సందర్భంగా, అభిమానులకు కానుకగా ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ పోస్టర్ చూస్తుంటే వావ్ అనిపిస్తుంది. పోస్టర్ లో చిరంజీవి త్రిశూలం పట్టుకొని ఓ భారీ కొండపై కొత్త లోకంలోకి వెళ్తున్నట్టు ఉంది. పోస్టర్ చూస్తేనే సినిమా దానికి తగ్గట్టు ఉండబోతుందని తెలుస్తుంది. ఇక మెగాస్టార్ పుట్టిన రోజున ఇలాంటి పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేయడంతో ఈ పోస్టర్ వైరల్ గా మారింది. ఇక ఈ సినిమా సంక్రాంతి కానుకగా 2025 జనవరి 10 న రిలీజ్ కాబోతుంది.




## మంచి ఛాన్స్ వదులుకున్న అల్లు అర్జున్..!



అల్లు అర్జున్ ఏదైనా ఈవెంట్ కి పాల్గొంటే చాలు ఆయన ఏం మాట్లాడతాడో అని ఆసక్తి మొదలైంది. ముఖ్యంగా మెగా వర్సెస్ అల్లు అంటూ ఫ్యాన్స్ మధ్య జరుగుతున్న ఈ గొడవల గురించి ఆయన ఏదైనా స్పందిస్తారా అని ఎదురుచూస్తారు. లేటెస్ట్ గా సుకుమార్ వైఫ్ తబిత సమర్పణలో రావు రమేష్ లీడ్ రోల్ లో తెరకెక్కిన మారుతి నగర్ సుబ్రమణ్యం ప్రీ రిలీజ్ ఈవెంట్ కు అల్లు అర్జున్ గెస్ట్ గా వచ్చాడు. తను మైక్ అందుకున్న ప్రతిసారీ తన ఆర్మీ గురించి చెప్పడం కామనే. ఈసారి కూడా స్పీచ్ లో తన ఫ్యాన్స్ ని బంగారం అంటూ వారిని ఖుషి చేశాడు అల్లు అర్జున్. ఐతే ఈ ఈవెంట్ లో అల్లు అర్జున్ ఒక గొప్ప అవకాశాన్ని వదులుకున్నాడని చెప్పొచ్చు. అదెలా అంటే ఎలాగు ఈవెంట్ సొంత వాళ్లదే అన్నట్టు కాబట్టి ఈవెంట్ లో నేడు జరుపుకునే మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే గురించి ప్రస్తావించి ఒక మెగా విష్ అందిస్తే సరిపోయేది. అల్లు అర్జున్ ఎంత పెద్ద స్టార్ అయినా చిరంజీవికి అభిమానే కాబట్టి మెగా ఫ్యాన్స్ అతన్ని ఎటాక్ చేయడం గురించి ఆలోచించే వారు. అలా కాకుండా ఈవెంట్ లో హీరోలను చూసి హీరో అయిన వాళ్లు ఉన్నారు. కానీ ఫ్యాన్స్ ని చూసి హీరో అయ్యానంటూ అల్లు అర్జున్ చెప్పుకొచ్చాడు. అంతేకాదు తన ఫ్రెండ్స్ కోసం తాను నిలబడతానని.. వారి కోసం ఎక్కడికైనా వెళ్తానని చెప్పాడు. అంటే ఇన్ డైరెక్ట్ గా అల్లు అర్జున్ తన స్నేహితుడు వైసీపీ నేత శిల్పా రవి కోసం వెళ్లడం గురించి మళ్లీ చెప్పుకొచ్చాడని ఆడియన్స్ కు అర్థమైంది. అసలే సోషల్ మీడియాలో ఈ ఇష్యూపై మెగా, పవర్ ఫ్యాన్స్ అంతా గరం గరంగా ఉంటే ఇప్పుడు మళ్లీ స్నేహితుల కోసం నేను నిలబడతా అని అల్లు అర్జున్ చెప్పడంపై ఆయన ఏం చెప్పదలచుకున్నాడో అర్థమైంది. ఐతే నిన్న ఈవెంట్ లో మర్చిపోయాడా లేదా కావాలని స్కిప్ చేశాడా అన్నది పక్కన పెడితే నేడు చిరు బర్త్ డే సందర్భంగా మెగాస్టార్ చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు అల్లు అర్జున్. చిరు అభిమాని అన్నది నైట్ ఈవెంట్ లో గుర్తురాలేదా ఇప్పుడు గుర్తొచ్చిందా అంటూ రకరకాల కామెంట్స్ పెడుతున్నారు. ఐతే వాళ్ల మధ్య ఏం జరుగుతుంది ఏంటి అన్నది పక్కన పెడితే.. అల్లు అర్జున్ ఫ్యాన్స్ విషయంలో చేస్తున్న కామెంట్స్ మాత్రం మెగా ఫ్యాన్స్ హర్ట్ అయ్యేలా చేస్తున్నాయి. మరి ఈ గొడవకు ఫుల్ స్టాప్ ఎప్పుడు ఎవరు పెడతారన్నది చూడాలి.

# రికార్డుల మోత మోగిస్తున్న క్రైమ్ థ్రిల్లర్..



ఓటీటీల్లో క్రైమ్ థ్రిల్లర్ జానర్ మూవీస్‌కు ఉండే డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ క్రమంలోనే తమిళ విలక్షణ నటుడు విజయ్ సేతుపతి నటించిన మహారాజా మూవీ రికార్డులు సృష్టిస్తుంది. అతని కేరీర్లో 50 వ సినిమాగా వచ్చిన ఈ మూవీ థియేటర్లలో రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఆ తర్వాత ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చి రికార్డులను క్రియేట్ చేస్తూనే ఉంది. 2024 ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో ఎక్కువ మంది చూసిన ఇండియన్ సినిమాగా విజయ్ సేతుపతి నటించిన మహారాజా నిలిచింది. నిథిలన్ సామినాథన్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ అయి వారాలు అవుతున్నా ఇప్పటికీ టాప్ 10 ట్రెండింగ్ మూవీస్‌లో ఉంది. అది కూడా 8 దేశాల్లో ఉండటం మరో ఘనత. 2024 నెట్‌ఫ్లిక్స్‌లో రికార్డ్ క్రియేట్ చేసిన క్రూ, లాపతా లేడీస్, సినిమాలను వెనక్కి నెట్టి మహారాజా ముందుకు దూసుకొచ్చాడు. ఇప్పటి వరకూ ఈ సినిమాకి 1.86 కోట్ల వ్యూస్ వచ్చాయి. దీనికి ముందు క్రూ మూవీకి 1.79 వ్యూస్ రాగా, లాపతా లేడీస్‌కు 1.71 కోట్లు వ్యూస్ వచ్చాయి. ఈ రెండు సినిమాలు కూడా థియేటర్లలో రికార్డులు కొల్లగొట్టాయి. అయితే ఇప్పుడు అలాంటి సినిమాలను విజయ్ సేతుపతి మహారాజాతో వెనక్కి నెట్టాడు. ఈ సిమాలో అతనితోపాటు బాలివుడ్ డైరెక్టర్ అనురాగ్ కశ్యప్, భారతీరాజా, అభిరామ్, మోహన్ దాస్ తదితరులు నటించారు. ఈ సినిమాకు కాంతారా ఫేమ్ అజనీస్ లోకనాథ్ సంగీతాన్ని అందించాడు. మహారాజా ఓ క్రైమ్ థ్రిల్లర్ మూవీ. ఈ సినిమాలో విజయ్ సేతుపతి సాధారణ బార్బర్‌గా నటించాడు. ఓ సందర్భంలో గుర్తు తెలియని వ్యక్తులు తన ఇంట్లో చొరబడి తమ జీవితాల్లో ఎంతో ముఖ్యమైన లక్ష్మిని ఎత్తుకెళ్లారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాడు మహారాజా. అసలు ఆ లక్ష్మి అన్నది సినిమాలో పెద్ద ట్విస్ట్‌గా ఉంటుంది. కథ మొత్తం దాని చుట్టూ తిరుగుతూ సస్పెన్స్‌లతో మైండ్ బ్లాక్ చేస్తుంది. ఈ క్రైమ్ థ్రిల్లర్ మూవీని ప్రేక్షకులు ఊహకందని విధంగా ట్విస్టుల మీద ట్విస్టులతో డైరెక్టర్ రూపొందించాడు. సినిమా స్టార్టింగ్ నుంచి చివరి వరకు ప్రతి సీన్ ఎంతో ఉత్కంఠ రేపుతోంది. ఇది తెలిసిన స్టోరియే అనుకొనే లోపే ట్విస్టులతో పిచ్చెక్కిస్తుంది. ఇది సినిమాకు బిగ్గెస్ట్ ప్లస్ పాయింట్. దీని కారణంగానే థియేటర్‌తో పాటు ఓటీటీల్లో దూసుకుపోతుంది. ఈ సినిమాలో విలన్‌గా బాలివుడ్ డైరెక్టర్ నటించడం ప్రధాన బలం. ఆయన విజయ్ సేతుపతితో పోటీపడి నటించాడు. ఓ చిన్న మిస్ అండర్ స్టాండింగ్ జీవితాలను ఎలా మారుస్తుంది అనేది ఈ సినిమాలో చూడొచ్చు.

# రేసుగుర్రంలా దూసుకెళ్తున్న హైడ్రా రంగనాథ్

## - రేవంత్‌పైకి దూసుకొస్తున్న రాజకీయ బుల్డోజర్లు

### తరచూ పార్టీలు మారే సీనియర్ నేతల ఫామ్ హౌస్ లే అధికం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చెరువైనా, ప్రభుత్వ భూమైనా కబ్జాకు కాదేదీ అనర్హం అన్నట్లుగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రతీ చెరువూ కబ్జా కోరలకు చిక్కుకున్న విషయం అందరికీ తెలిసిందే. నగరం చుట్టు పక్కల కబ్జాకోరులకు చెక్ పెట్టేందుకు రేవంత్ రెడ్డి తీసుకున్న సంచలన నిర్ణయం హైడ్రా. హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి నగరాల పరిధిలో ఆక్రమణకు గరైన ప్రభుత్వ భూములను రక్షించి, కబ్జాకోరుల వెన్నులో వణుకు పుట్టించడంలో ఊహలకందని విధంగా దూసుకుపోతున్న హైడ్రా పనితీరుపై ప్రసంశలు వెల్లువెత్తుతున్నాయి. జయహో రేవంత్, జయహో హైడ్రా కమీషనర్ రంఘనాథ్ అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకూ అంతా ఓకే ఆపరేషన్ హైడ్రాకు తిరుగులేదు. కానీ తాజాగా హైడ్రా కథ కొత్త మలుపు తిరుగుతోంది. అత్యంత ప్రమాదకరమైన పొలిటికల్ ముళ్లపొదలను దాటుకుని ముందుకు సాగాల్సిన సవాలు హైడ్రా ముందుంది.

### దానంతో ప్రారంభం

హైడ్రాకు మొదటి పొలిటికల్ సవాల్ విసిరింది ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్. బీఆర్ఎస్ వీడి ప్రస్తుతం అధికార కాంగ్రెస్ కొనసాగుతన్నారు ఎమెల్యే దానం. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 69, నందగిరి హిల్స్ , గురుబ్రహ్మ నగర్ కాలనీలో 800 గజాల ప్రభుత్వ స్థలం ఉంది. ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలాన్ని రక్షించి, గోడ కడితే, ఆ గోడను కూల్చేశారు దానం అనుచరులు. దీంతో దానంతోపాటు అనుచరలపై జీహెచ్ఎంసీ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో దానం ఏ3గా ఉన్నారు. దీంతో అధికార పార్టీలో ఉన్న తనపైనే ఫిర్యాదు చేస్తారా అంటూ దానం చిందులేసిన విషయం తెలిసిందే. నేను లోకల్,నీ సంగతి తేలుస్తా అంటూ రెచ్చిపోయారు.

### మరికొందరు సొంతపార్టీ నేతలపై ఆరోపణలు

ఇలా మొదలైన పొలిటికల్ వివాదం హైడ్రాను చుట్టుముడుతోంది. అక్రమ నిర్మాణాలు కూల్చుకుంటూ పోతుంటే, అంతే స్థాయిలో హైడ్రా తీరుపై అధికార పార్టీ నేతలు భగ్గుమంటున్నారు. ఇదంతా సిఎంకు తెలిసే జర్నుగుతుందని మరికొందరు రేవంత్ తీరుపై మండిపడుతున్నారట. ఇదిలా ఉంటే అసలు సినిమా ముందుంది. దానం నాగేందర్ వివాదం కేవలం ట్రైలర్ మాత్రమే అనేలా ప్రస్తుత పరిస్థితులు కనిపిస్తున్నాయి. నగరంలోని ప్రముఖ చెరువులను కబ్జా చేసిన నేతలు కొందరు నిబంధనలకు విరుద్ధంగా బఫర్ జోన్ పరిధిలో విలాసవంతమైన గెస్ట్ హౌస్లు నిర్మించుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### మంత్రి ఫ్యామిలీ ఫామ్ హౌస్

హిమాయత్ సాగర్ పరిధిలోని బఫర్ జోన్ ఆక్రమించి ఓ మంత్రి ఆయన సోదరులు ఒక్కొక్కరు పదిఎకరాల్లో గెస్ట్‌హౌస్‌లు నిర్మించి,ప్రభుత్వ భూమి కబ్జా చేసారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తరుచూ ఆ మంత్రి సైతం అదే ఫామ్ హౌస్‌కు వెళ్తుంటారట. మరి నెక్ట్స్ హైడ్రా కన్ను ఈ ఫామ్ హౌస్‌లపై పడితే దానం రెచ్చిపోయినట్టుగానే ఆయన కూడా హైడ్రాపై కన్నెర్రజేస్తారా, లేక రేవంత్‌పై కక్ష కడతారా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.

### తరచూ పార్టీలు మారే సీనియర్ నేతల ఫామ్ హౌస్‌లు

హిమాయత్ సాగర్‌కు మరోవైపు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతకు చెందిన ఫామ్ హౌస్ ఉంది. ఈ ఫామ్ హౌస్ కూడా బఫర్ జోన్‌ను ఆక్రమించి నిర్మించిందే అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ సీనియర్ నేతను రేవంత్ టచ్ చేయగలరా ఆ ఫామ్ హౌస్ కూల్చగలరా అని ప్రతిపక్షాలు సవాల్ చేస్తున్నాయి.

### రేవంత్ సోదరుడిపైనే ఆరోపణలు



దుర్గం చెరువుకు చెందిన బఫర్ జోన్ పరిధిలో ఏకంగా సిఎం రేవంత్ రెడ్డి అన్నయ్య తిరుపతి రెడ్డి విలాసవంతమైన ఇంటిని నిర్మించుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరి సొంత సోదరుడి ఇంటిపైకి రేవంత్ హైడ్రా బుల్డోజర్ వెళ్తుందా ఆ ఇంటినీ కూల్చేస్తారా, కూల్చకపోతే వచ్చే విమర్శలకు బదులివ్వగలరా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతన్నాయి.

### ముందు హైడ్రా వెనుక పార్టీ నేతలు

రేవంత్ రెడ్డికి హైడ్రా దూకుడు కంటిమీద కునుకులేకుండా చేస్తుంది.రాజకీయ నాయకుల గుండెల్లో గునపాలు దించుతోంది. అలా అని హైడ్రాను అడ్డుకుంటే ప్రజల్లో అబాసుపాలవ్వాల్సి వస్తుంది. ముందు చూస్తే హైడ్రా, వెనుక చూస్తే పార్టీ నేతల కబ్జా ఆరోపణలు. ఈ బుల్డోజర్ ప్రకంపనలు రేవంత్ ఎలా ఎదుర్కొంటారనేది ఉత్కంఠతగా మారింది.

# ప్రజల మనిషిని నాకెందుకు సెక్యూరిటీ

## - సెక్యూరిటీ వద్దని చెప్పేసిన ఎమ్మెల్సీ కోదండరాం

## - ప్రజలే నాకు రక్ష వాళ్ళ అభిమానమే నాకు అండ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కొత్తగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపికైన ప్రొఫెసర్ కోదండరాం తనకు ఇచ్చిన భద్రతను నిరాకరించారు. ఎమ్మెల్సీలకు ఇచ్చే సాధారణ భద్రత కూడా తనకు వద్దని తేల్చిచెప్పేశారు. ఈ మేరకు ప్రభుత్వం ఇచ్చిన గన్ మెన్ లను తిప్పిపంపేశారు. దీంతో కోదండరామ్ నిర్ణయం వెనుక ఉన్న కారణంపై రాష్ట్రంలో చర్చ జరుగుతోంది. అయితే ఆయనే స్వయంగా దీని వెనుక ఉన్న కారణం వెల్లడించారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత శాసనమండలి సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన ప్రొఫెసర్ కోదండరాం ఆ వెంటనే తనకు పంపిన గన్ మెన్లను వెనక్కి పంపేశారు. తాను ప్రజల మనిషిని అని, కాబట్టి వ్యక్తిగత భద్రతా సిబ్బంది అవసరం లేదని ఆయన అధికారులకు సమాచారం ఇచ్చారు. తనకు గన్ మెన్ల భద్రత ఉంటే ప్రజలతో సంబంధాలు దెబ్బతినే ప్రమాదం ఉందని, అందుకే భద్రతను నిరాకరించినట్లు తెలిపారు. భద్రత లేకపోతేనే ప్రజలు తన వద్దకు స్వేచ్ఛగా వచ్చి సమస్యలు చెప్పుకునేందుకు అవకాశం ఉంటుందని ఎమ్మెల్సీ కోదండరాం తెలిపారు. సెక్యూరిటీ ఉంటే ప్రజలు స్వేచ్ఛగా తన వద్దకు రాకుండా నిలువరించే ప్రమాదం ఉంటుందన్నారు. కాబట్టి తనకు భద్రత వద్దన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలోనూ కోదండరామ్ ఎలాంటి భద్రత లేకుండానే రాత్రీ పగలూ నిరసనల్లో పాల్గొనేవారు. రాష్ట్రవ్యాప్తంగా అలాగే తిరుగుతూ ప్రజలతో మమేకమయ్యేవారు. ఇప్పుడూ అలాగే ఉండాలని ఆయన కోరుకుంటున్నట్లు తెలుస్తోంది.

## విధి నిర్వహణలో ఉన్న మహిళా జర్నలిస్టులపై దాడి చేయడం

# హేయమైన చర్య

**పాత్రికేయులపై దాడి సహించరానిది**

**- సీఎం సొంత ఊరిలో ఇంత దాష్టీకం**

**- దాడి చేసిన వారిపై నాన్ బెయిలబుల్ వారెంట్ బుక్ చేయాలి**

### గౌటి రామకృష్ణ -

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలో ఇద్దరు మహిళా జర్నలిస్టుల మీద కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం అమానుషం అని తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ అన్నారు.రుణమాఫీ అమలుపై క్షేత్రస్థాయి రిపోర్టింగ్ చేస్తుండగా మహిళలు అని చూడకుండా సరిత, విజయ రెడ్డి, జర్నలిస్టులను బూతులు తిడుతూ ఫోన్లు, కెమెరాలు లాక్కోవటమే కాకుండా భౌతిక దాడికి పాల్పడడం సిగ్గుమాలిన చర్య అని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా జర్నలిస్టుల మీద భౌతిక దాడి జరగడం పదేళ్ల తెలంగాణ చరిత్ర, అరవై ఏళ్ల ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో తొలిసారి అని ఇలాంటి దాడులను సహించేది లేదని టీజేఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ హెచ్చరించారు.వెంటనే దాడి చేసిన గుండాలపైన కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని టీజేఎస్ఎస్ డిమాండ్ చేస్తుందని అన్నారు.మహిళా



జర్నలిస్టుల పై జరిగిన దాడి పై వెంటనే మహిళా కమిషన్ కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని గౌటి రామకృష్ణ అన్నారు.

# తీహార్ జైలులో కవితకు అస్వస్థత

## - ఢిల్లీ ఎయిమ్స్‌కు తరలింపు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ అయి జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న మాజీ సీఎం కేసీఆర్ కూతురు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి అస్వస్థతకు గురయ్యారు. దీంతో జైలు అధికారులు ఆమెను హుటాహుటిన ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు అక్కడ చికిత్స అందుతోంది. వైరల్ ఫీవర్, గైనిక్ సమస్యలతో ఆమె బాధపడుతున్నట్లు తెలిసింది. ఈ మేరకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కాగా, నెల క్రితం కూడా ఆమె తీవ్రస్వస్థకు గురయ్యారు. జులై 16న ఆమె జైలులోని అస్వస్థతకు గురి కాగా ఆమెను దీన్‌దయాళ్ అసుపత్రికి తరలించారు. అప్పడు తీవ్ర జ్వరం, గొంతునొప్పుతో ఆసుపత్రిలో చేరారు. పరీక్షించిన వైద్యులు అవసరమైన చికిత్సలు నిర్వహించారు. అనంతరం డిశ్చార్జ్ చేయగా తిరిగి జైలుకు పంపించారు. ఇప్పుడు కూడా మరోసారి ఆమె అస్వస్థతకు గురి కావటంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ మేరకు కవితను పరామర్శించేందుకు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీకి వెళ్లనున్నట్లు తెలిసింది.

# నెల్లికల్లు ఎత్తిపోతల పథకానికి భూసేకరణ

## - అడ్డంకులు లేకుండా ముందుకు సాగాలి

## - ఏప్రిల్ కల్లా భూసేకరణ పూర్తి

## - అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు

**హైదరాబాద్,(ప్రశ్న న్యూస్):** నెల్లికల్లు ఎత్తిపోతల పథకానికి భూసేకరణ ఎట్టి పరిస్థితిలలో అడ్డు కాకూడదని రాష్ట్ర నీటి పారుదల ,పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎప్రిల్ మాసంతానికి భూసేకరణ పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర సచివాలయంలో నెల్లికల్లు ఎత్తిపోతల పథకం పురోగతి పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. నల్లగొండ లోకసభ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి,శాసనసభ్యులు కుందూరు జయదీర్ రెడ్డి ,మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి లతో పాటు ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్,నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,చీఫ్ ఇంజినీర్లు అజయ్ కుమార్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూసేకరణ విషయమై రైతులతో త్వరితగతిన సంప్రదింపులు జరిపి పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. అదే సమయంలో అటవీశాఖ భూములకు అదనంగా చెల్లించాల్సిన చెల్లింపుల విషయమై ఆయన ప్రస్తావిస్తూ అందుకు సంబంధించిన ప్రతిపాదనలము వెంటనే పూర్తి చేయాలన్నారు.,÷ండింగ్ లో ఉన్న 23 కోట్ల విద్యుత్ బకాయిలతో పాటు పెరిగిన విద్యుత్ బకాయిల ప్రతిపాదనలు తక్షణమే పంపాలని ఆయన అధికారులకు చెప్పారు. అదే విదంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో కొత్తగా నిర్మించ తలపెట్టిన చెక్ డ్యామ్ నిర్మాణానికి పాలనపరమైన అనుమతులు తీసుకోవడంతో పాటు మొత్తం ఐదు చెక్ డ్యామ్ లకు తక్షణమే టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.ఏ.యం.ఆర్.పి పరిధిలోని లో లెవల్ కెనాల్ లో జంగిల్ కటింగ్ వెంటనే మొదలు పెట్టాలని ఆయన చెప్పారు. దాంతో పాటుగానే యన్.యస్.పి కెనాల్ పరిధిలో ఉన్న మరమ్మతులను గుర్తించి వెంటనే పనులు మొదలు పెట్టాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## స్పోర్ట్స్ అథారిటీ లోగోను ఆవిష్కరించిన సిఎం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ లోగోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. సచివాలయంలో సిఎం రేవంత్ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, కమిషన్ చైర్మన్ శివసేనా రెడ్డి, తదితరులు

# రాహుల్‌కు పెళ్లి అయినట్లు ఉంది

## - బంగ్లాదేశ్ బ్లిడ్జ్ పత్రికలో కథనం చదివా

## - కావాలంటే దానిని చూపించడానికి సిద్ధం

## - మెదక్ ఎంపి రఘునందన్ రావు ప్రకటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** లోక్‌సభ పక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి గతంలోనే పెళ్లి అయినట్లుగా సమాచారం ఉందని మెదక్ ఎంపీ, బీజేపీ సీనియర్ నేత రఘునందన్ రావు హాట్ కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీకి పెళ్లి అయిందని బంగ్లాదేశ్ వార్తాపత్రిక బ్లిట్జ్‌లో వార్త వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆ పత్రికలో రాహుల్‌తో ఉన్న అమ్మాయి ఎవరని రఘునందన్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ విదేశీ జర్నలిస్టులు రాసిన పత్రికలనే నమ్ముతారు. అందులో వార్తలు రాసే వ్యక్తి ఒక షేర్స్ బ్రోకర్. హిండెన్ బర్గ్ నమ్మిన రాహుల్ బంగ్లాదేశ్ బ్లిడ్జ పేపర్‌ను కూడా నమ్మాలి. ఆ పేపర్‌లో రాహుల్ గురించి స్పష్టంగా రాశారు. కాంగ్రెస్ నేతలు హిండెన్ బర్గ్‌ను నమ్మితే నేను బ్లిట్జ్‌ను నమ్ముతా. అందులో ప్రచురితమైన ఫొటోలో రాహుల్‌తో ఉన్న అమ్మాయిలు ఎవరు? రాహుల్ పెళ్లి చేసుకున్నారా? లివింగ్ రిలేషన్‌షిప్‌లో ఉన్నారా అనేది తేలాలి. సీఎం రేవంత్.. రాహుల్ అపాయింట్మెంట్ ఇప్పిస్తే నేను ఢిల్లీకి వెళ్లి రాహుల్‌కి బ్లిట్జ్ పేపర్ చూపిస్తానని అన్నారు. అదానీ తప్పుడు వ్యక్తి అయితే ఆయనతో ఒప్పందాలు ఎందుకు చేసుకున్నారు? సెబీ ఛైర్మన్ అయితే షేర్స్ కొనకూడదా? హిండెన్ బర్గ్ విడుదల చేసిన రిపోర్ట్‌ని పరిశీలించిన సుప్రీం కోర్టు ఎక్కడా అవకతవకలు జరగలేదని తీర్పు ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు అదానీతో ఒప్పందాలు చేసుకుంటారు. కానీ వాళ్ళ పార్టీ నేతలు మాత్రం అదానీ వ్యాపారాన్ని ప్రశ్నిస్తారు. మా తమ్ముడు దందా చేయొద్దా అని సీఎం రేవంత్ అంటున్నారు. ముందు దందా అని దేన్ని అంటారో సీఎం తెలుసుకోవాలి. అక్రమ పనులను దందా అంటారు. బాంబే రెడ్ లైట్ ఏరియాకి వెళ్తే దందా అంటే ఏంటో చెప్తారు. ప్రధాని మోదీపై ఇష్టానుసారంగా మాట్లాడిన బీఆర్ఎస్‌కు ఏ గతి పట్టిందో, కాంగ్రెస్‌కు అదే గతి పడుతుందని రఘునందన్ విమర్శించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588